



మాట్లాడుతున్న ఆచార్య మన్సూర్ రెహ్మాన్

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాలలో ప్రిన్సిపల్ జె.హేమంత్ అధ్యక్షతన నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ ఎ.సత్యనారాయణ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఆ పార్టీ నగర అధ్యక్షులు జాన్ విల్సన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిసిసి ఉపాధ్యక్షులు ఎం.సుధాకర్ బాబు, పిసిసి అధికార ప్రతినిధి ఎ.కరుణాకర్ బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పోతుల శేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ప్రమీల పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ కళాశాలలో...

నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో అంబేద్కర్ కాంస్య విగ్రహానికి క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ సాయి గోపాల్, రిజిస్ట్రార్ శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.సుబ్రహ్మణ్యం కుమార్, వైస్ ప్రిన్సిపల్ అక్తర్ భానుతో పాటు పలువురు నివాళి అర్పించారు.

టౌన్ మోడల్ కళాశాలలో...

నగరంలోని టౌన్ మోడల్ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సి.సుంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జమీర్ పాషా, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపల్ లాలప్ప, మిడుతూరు ప్రిన్సిపల్ శంకర్ నాయక్, వెల్దుర్తి కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణ్ రెడ్డి, పాములపాడు ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, టౌన్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పత్తికొండ : తుగ్గలితో పాటు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. తుగ్గలి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవి, మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, మారెళ్లలో అంబేద్కర్ విగ్రహానికి విజయ్, రామలింగయ్య పల్లె, పెండేకల్లు తదితర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. రామలింగాయపల్లెలో ఉపాధ్యాయులు ప్రసాద్ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ మల్లికార్జున, వీఆర్‌ఒ రహిమాన్ పాల్గొన్నారు.

డిసిఎంఎస్ కార్యాలయంలో...

కర్నూలు క్రైమ్ : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కర్నూలు డిసిఎంఎస్ కార్యాలయంలో సంస్థ ఛైర్మన్ సిహెచ్.శిరోమణి మద్దయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేవభూషణం, బడేసాహెబ్, రామకృష్ణ, వినయకుమార్ రెడ్డి, మేనేజర్ రాజేష్, కార్యాలయ సిబంది పాల్గొన్నారు.

ఫార్మసీలో...

కర్నూలు నగరంలోని ఎ.క్యాంపులో ఉన్న మదర్ థెరిసా బీఫార్మసీ కళాశాలలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలం సతీష్ విద్యార్థులకు బిఆర్.అంబేద్కర్ గొప్పతనాన్ని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ రవి కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కాసర్ల సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **బెళగల్‌లోని** బస్టాండ్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి మండలంలోని ఆయా నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. బెళగల్ సర్పంచ్ పాండురంగన్న సమక్షంలో శెట్టి బలిజ సంఘం మండల అధ్యక్షులు పరమేష్, భగత్ సింగ్ సంఘం మండల అధ్యక్షులు పోలాని వెంకటేష్, ఎపిడబ్ల్యుజెఎఫ్ బృందం పాల్గొని నివాళి అర్పించారు. **వెల్దుర్తి** పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు నాయకులు సూకల శ్రీను, అంజి, కర్ర, కల్లయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. **మద్దికెరలో** అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎపి ఎంఆర్‌పిఎస్ తాలూకా అధ్యక్షులు ఆనంద్ కుమార్, ఎస్సీ సెల్ నాయకులు వీరోబా, బుజ్జన్న, నాగేష్ పాల్గొన్నారు.


ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న సిబ్బంది


సిల్వర్ జూబ్లీ కళాశాలలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ సాయి గోపాల్, కళాశాల ప్రిన్సిపల్ వివి.సుబ్రహ్మణ్యం కుమార్

హంద్రీ నది పరిరక్షణ అందరి బాధ్యత

- హంద్రీ నది పరిరక్షణపై చర్చా గోష్టి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

హంద్రీ నది పరిరక్షణ అందరి బాధ్యత అని ఆచార్య మన్సూర్ రెహ్మాన్ తెలిపారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్మారక కిసాన్ ఘాట్‌లో హంద్రీ నది పరిరక్షణపై చర్చా గోష్టి కార్యక్రమం బుధవారం చంద్రశేఖర్ కల్కూర అధ్యక్షత నిర్వహించారు. ఆచార్య మన్సూర్ రహ్మాన్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ప్రముఖ భూగర్భజలాల నిపుణులు, విశ్రాంత ఉపసంచాలకులు ముచ్చుకోట చంద్రశేఖర్ మాట్లాడుతూ హంద్రీ నది అతి తక్కువ లవణాల శాతం కలిగి వుండి కొన్ని వందల సంవత్సరాలు ఈ ప్రాంతానికి తాగు , సాగునీటి అవసరాలను తీర్చిందని అన్నారు. ఈ నది పుట్టిన ప్రదేశం , పరివాహక ప్రాంతాన్ని పరిశీలిస్తే యిక్కడి ఇసుకలో కూడా వజ్రాలు లభించే అవకాశముందని చెప్పారు. హంద్రీనదిలో తప్పు ప్రాంతమయిన కర్నూలు నగరవాసుల నీటి వాటా సాధించి నిరంతర ప్రవాహం ఉండేలా చర్యలు తీసుకుంటే నది ప్రాంతాన్ని రక్షించుకోగలమన్నారు. హంద్రీ నది పరిరక్షణ ఉద్యమ నాయకులు రాజా గోపాల రెడ్డి మాట్లాడుతూ 2004లో కొందరు మిత్రులతో కలసి కార్యక్రమం ప్రారంభించి నది తీర ప్రజలలో అవగాహన కలిగించే ప్రయత్నం చేశామన్నారు. ఆర్థికవేత్త ఆచార్య మన్సూర్ రహ్మాన్ మాట్లాడుతూ ఒకప్పుడు కర్నూలు పట్టణం హంద్రీనదికి ఒక వైపు మాత్రమే ఉండేదని, ప్రస్తుతం రెండు నదుల మధ్య వేగంగా నగరం విస్తరించినట్లు చెప్పారు. దీని కారణంగా నదుల ప్రాంతం దురాక్రమణలకు గురయి తరచూ నగరం వరదలకు కారణమవుతూ పాతబస్తీ మునక అవకాశాలు ప్రమాదస్థాయికి చేరుకున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇది మరింత ప్రమాదకర స్థాయికి చేరే అవకాశం ఉందన్నారు. నదుల పరివాహక ప్రాంతాలను రక్షిస్తే కర్నూలు నగర సురక్షితంగా ఉంటుందని తెలిపారు. దీనికి సంబంధించిన సమగ్ర నివేదికను అధికార యంత్రాంగానికి అందజేస్తామని పేర్కొన్నారు. సామాజిక వేత్తలు జెఎస్. ఆర్‌కె.శర్మ, ముచ్చుకోట విజయకుమారి, ఎలమంచి రామయ్య, చారిత్రకారులు ఇమ్మానుయేల్, సుధాకర్ గౌడ్, ప్రణాళిక శాఖ సంయుక్త కార్యదర్శి స్టీఫెన్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

- టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి.నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం, వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఆదోని మదర్ థెరిస్సా వికలాంగుల సంఘం, కోస్కి వికలాంగుల సంఘం, మండల సమైక్య ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈనెల 8 నుంచి 11 వరకు చేపట్టే పోరుబాట యాత్రను విజయవంతం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి.నాయుడు కోరారు. బుధవారం జిల్లా టిడిపి కార్యాలయంలో పోరుబాట వాల్ పోస్టర్లను బిటి.నాయుడు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎల్లప్ప మాట్లాడుతూ పోరు బాట యాత్ర ఆదోనిలో మొదలై కర్నూలులో కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నాతో ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని రాజకీయ పార్టీలు టిడిపి, కాంగ్రెస్,బిజెపి, సిపిఎం, సిపిఐ, జనసేన పార్టీల అధ్యక్షులు కార్యదర్శులకు ఆహ్వాన పత్రం ఇచ్చి పిలిచారన్నారు. అందులో భాగంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బిటి నాయుడు చేత పోస్టరు విడుదల చేయించారు. బిటి నాయుడు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలకు పరిష్కారానికి టిడిపి ఎప్పుడూ మీ వెన్నంటూ ఉంటుందన్నారు. జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల సంఘాలు ప్రజా సంఘాలు విభిన్న ప్రతిభవంతుల సమైక్యలు తో పాటుగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు , నియోజకవర్గ ఇన్చార్జులు పాల్గొని విజయంతం చేయాలని జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వికలాంగులకు పోరాట సమితి జిల్లా అధ్యక్షులు జిల్లా వికలాంగ సంక్షేమ సంఘం నాయకులు కుమ్మరి మద్దిలేటి, మక్బూల్ బాషా రామదాసు, భాగ్యలక్ష్మి, వికలాంగుల హక్కుల పోరాట సమితి తాలూకా నాయకులు రంగన్న పాల్గొన్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న బిటి.నాయుడు

కెజిబివిలో కాంట్రాక్టు ఉద్యోగ నియామకాల్లో భారీ అక్రమాలు..!

- రూ.లక్షల్లో అధికారుల చేతివాటం...

- అర్హులైన నిరుద్యోగులకు మొండి చేయి....

ప్రజాశక్తి-ఆలూరు

అక్రమ సంపాదనకు ఆశపడుతూ కెజిబివి పాఠశాల కాంట్రాక్టు ఉద్యోగ నియామకాల్లో అధికారులు భారీగా అక్రమాలు పాల్పడుతున్నారు. అనర్హులైన వారి నుంచి రూ.లక్షలు తీసుకొని అర్హులకు అన్యాయం చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలు బేఖాతరు చేస్తూ అడ్డగోలుగా ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు సమాచారం.

కర్నూలు సమగ్ర శిక్షలోని కెజిబివి పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. గత మే 27న నోటిఫికేషన్ జారీ చేయగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 53 కెజిబివి పాఠశాలల్లో ప్రిన్సిపల్, సిఆర్‌టి, పిజిటి, పిఇటి పోస్టులకు 233 ఖాళీ పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పోస్టులకు జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నియామకాలు జరిగాయి. సెలక్షన్ కమిటీలో జెసి, డిఇఒ, సమగ్ర శిక్ష ఎపిసి, జిసిడిఒ ఉంటారు.

ఉద్యోగ నియామక నిబంధనలు

ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో అభ్యర్థుల విద్యార్హత నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్‌ను బట్టి 1:3, 1:5 నిష్పత్తి ప్రకారం సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలుస్తారు. ఈ వెరిఫికేషన్‌లో మెరిట్ ఉన్న అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో స్కిల్ టెస్టుకు పిలవాలి. ఈ స్కిల్ టెస్టులో ఎవరైతే టీచింగ్ (డెమో) బాగా చెబుతారో వారిని సెలక్షన్ కమిటీ మార్కులు కేటాయించి ఎంపిక చేస్తారు. గతంలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెయిటేజ్ మార్కులు ఏడాదికి 0.5 కేటాయించాలి.

నియామకాల్లో భారీగా అక్రమకాలు

ఆలూరు కెజిబివి పాఠశాలలో నియామకమైన ఉద్యోగికి వాస్తవంగా ఇంటర్, బిఇడిలో మార్కులు తక్కువ వచ్చాయి. దరఖాస్తులో ఎక్కువ మార్కులు చూపిస్తూ ఉద్యోగావకాశాలు కల్పించారు. బేతంచెర్ల కెజిబివిలో ఉద్యోగం సంపాదించిన నాన్ టీచింగ్ ఉద్యోగి, పని చేస్తూనే రెగ్యులర్ బిఇడి చదివి టీచింగ్ జాబ్ సంపాదించారు. ఉద్యోగం చేస్తూ చదువుతున్న ఆమెకు మెరిట్ మార్కులు ఇచ్చారు. నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం టీచింగ్ సర్వీసును మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. కెజిబివిలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సర్వీసును పరిగణనలోకి తీసుకొని వెయిటేజి మార్కులు ఇచ్చి ఉద్యోగం కల్పించారు. ఇలా స్కిల్ టెస్టులో ఎంపిక కాని వారిని, విద్యార్హతలు లేనివారిని రోస్టర్‌లో మాయాజాలం చేస్తూ అధికారులు భారీగా అక్రమాలకు పాల్పడి నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేసినట్లు తెలిసింది.



అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మైనా



కెజిబివి పాఠశాలలో చేపట్టిన కాంట్రాక్టు ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి. నిబంధనలకు విరుద్ధంగా అనర్హులకు ఉద్యోగావకాశాలు కల్పించి అర్హులకు అన్యాయం చేశారు. తప్పుడు సర్టిఫికెట్లు చూపించిన వారికి కూడా ఉద్యోగావకాశాలు కల్పించారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టి, అర్హులకు న్యాయం చేయాలి. అక్రమాలకు పాల్పడి అధికారాన్ని దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.

నియామకాలు మాకు సంబంధం లేదు...

- ఎంఇఒ కోమలదేవి, ఆలూరు

కెజిబివి పాఠశాల పోస్టుల నియామకాలు మాకు ఎలాంటి సంబంధం లేదు. వారి నియామకాలు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతుంది. పాఠశాలలో విద్యార్థులకు బోధన, మౌలిక వసతుల వంటి సమస్యలపై సందర్శించి ఉన్నతాధికారులకు తెలుపుతాం.

దళిత మహిళపై అత్యాయత్నం
నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, అలివేలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

దళిత యువతి మేఘనను విచక్షణ రహితంగా హింసించి నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.అరుణ, ఎన్. అలివేలు డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన హరికృష్ణ అతని తల్లిదండ్రులు కలిసి దళిత యువతి మేఘనను ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుని వేరుపడి తిరిగి పెద్దల పంచాయతీతో తిరిగి కాపురానికి పిల్చుకున్న హరికృష్ణ మేఘనను ప్రేమ పెళ్లి చేసుకుందనే కారణంతో ఆమె తల్లిదండ్రులకు ఒకే కూతురు కావడంతో ఆస్తి మొత్తం వస్తుందనే కారణంతో పెళ్లి చేసుకున్నాడన్నారు. ఆమె తల్లిదండ్రులు ప్రేమ పెళ్లి చేసుకుంటే ఆస్తితో సంబంధం లేదని, సంతకం పెట్టమని అడిగారని ఆమె సంతకం పెట్టడంతో ఆస్తి వద్దని మీ అమ్మ నాన్నలకు సంతకం పెడతావా అంటూ మేఘన పై భర్త హరికృష్ణ, అత్తమామలు విచక్షణారహితంగా నరికి చంపడానికి ప్రయత్నం చేశారన్నారు. తీవ్రంగా గాయపడిన మేఘన ప్రస్తుతం కొన ఊపిరితో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుందని తెలిపారు. మేఘనను నమ్మించి పెళ్లి చేసుకుని ఆస్తి కోసమే ఈ విధంగా దుర్మార్గంగా హత్యాయత్నానికి పాల్పడ్డ భర్త, అత్తమామలపై ఫోక్సో, హత్యాయత్నం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా ఎస్‌పి కలెక్టర్ స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు.


మాట్లాడుతున్న అరుణ, అలివేలు

దళిత మహిళను పరామర్శించిన కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

దళిత మహిళ మేఘన పై హత్యాయత్నం చేసిన భర్త అత్తమామలను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు మేఘనను కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, నగర అధ్యక్ష కార్యదర్శులు ఏసు, భాస్కర్, నాయకులు ఆనంద్, రోశయ్య పరామర్శించారు. వారు మాట్లాడుతూ కర్నూలు నగరం వీకర్ సెక్షన్ కాలనీలో భర్త హరికృష్ణ, మామ వెంకటేశ్వర్లు, అత్త సుంకమ్మ ముగ్గురు కలిసి ప్రేమించి పెళ్ళి చేసుకున్న మేఘనపై హత్యా ప్రయత్నం చేయగా ఆమె ప్రభుత్వ హాస్పిటల్‌లో వెంటిలేషన్ పై ఉందన్నారు. వారి తల్లిదండ్రులను విచారించగా ఈ క్రింది విషయాలు మాదృష్టికి వచ్చిందన్నారు. దాదాపు మూడు మాసాల క్రితం నర్సింగ్ పూర్తి చే సి ప్రైవేట్ నర్సింగ్ హోంలో పని చేస్తున్న మేఘన అనే దళిత అ మ్మాయిని వడ్డే కులానికి చెందిన హరిక్రిష్ణ ప్రేమించి పెళ్లి కూడా చేసుకున్నారన్నారు. ఈ పెళ్లి చేసుకోవడం అబ్బాయి తల్లి దండ్రులకు ఇష్టం లేకపోవడంతో సంసారం కుదురుగా జరగక పోయినా అమ్మాయి తప్పదు ప్రేమించి పెళ్లి చేసుకున్నానని సంసారం బలవంతంగా చేస్తున్నది అన్నారు పెళ్ళి ఇష్టం లేని అత్త,మామ(సుంక మ్మ, వెంకటేశ్వర్లు) భర్తతో కలిసి ఇష్టం వచ్చినట్లు కొట్టడం వలన మేఘన చావు బతుకుల మధ్య ప్రభుత్వ హా స్పిటల్ లో వెంటిలే షన్ పై వుందన్నారు. మా అమ్మాయికి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడి మా అమ్మాయిపై హత్యాయత్నం చేసిన ఆముగ్గు రిని అరెస్టు చేయాలని కెవిపిఎస్ ప్రతినిధి బృందంతో తల్లిదండ్రులు మొరపెట్టు కున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి ఆ ముగ్గురు బాధ్యులను అరెస్టు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది.

హోంగార్డుల సేవలు ప్రశంసనీయం : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

హోంగార్డ్జుల సేవలు ప్రశంసనీయని, అందరూ బాగా పని చేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ అన్నారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో 61వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ మాట్లాడారు. పోలీసులతో సమానంగా హోంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణలో విధులు, సేవలు అందిస్తుండటం అభినంద నీయమన్నారు. అందరి సహాయ సహకారాలతో ఒక టీమ్ వర్క్ గా పని చేస్తేనే మంచి పేరు వస్తుందన్నారు. దేవరగట్టు బన్ని ఉత్సవం, పండగలు, ఆదోని, కర్నూలు వినాయచవితిలలో మంచిగా విధులు నిర్వహించారన్నారు. వచ్చే ఎన్నికల విధులలో అందరూ బాగా పని చేయాలన్నారు. జిల్లా ఎస్‌పిగా తన పరిధిలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తానన్నారు. సమస్యలుంటే ఎస్‌పి వాట్సప్ నెంబర్‌కు పంపించాలన్నారు. అవినీతి, అక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. పారదర్శకంగా, నిజాయితీగా పని చేయాలన్నారు. క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. సదరన్ రీజియన్ హోంగార్డ్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ మాట్లాడుతూ...1963 సంవత్సరంలో ఆవిర్భవించిన హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. ఇతర డిపార్ట్ మెంట్ లలో కూడాహోంగార్డులు మంచి విధులు నిర్వహిస్తున్నారన్నారు.

ఏ కారణంగానయినా మరణించినా కేంద్రప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వ ఫథకాలైనా పిఎం సురక్ష బీమా యోజన, పిఎం జీవన జ్యోతి బీమా యోజన కింద రూ.2 లక్షల పరిహారం లభిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు యాక్సిస్ బ్యాంకు నుండి రూ. 30 లక్షలు ఇస్తుందన్నారు. దహన సంస్కారాలకు రూ.10 వేలు, ఫ్లాగ్ ఫండ్ రూ.10 వేలు, మెడికల్ క్లెయిమ్ రూ. 10 వేలను జిల్లా హోంగార్డ్సు వేల్ఫేర్ ఫండ్ నుండి అందిస్తున్నామన్నారు. 2018 నుండి మృతి చెందిన హోంగార్డుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, బిటెక్, ఎంటెక్ లలో మంచి మార్కులు సాధించిన 34 మంది హోంగార్డుల పిల్లలకు మెరిట్ స్కాలర్ షిప్స్ కింద మొత్తం రూ. 88 వేల నగదు రివార్డులు అందజేశారు. స్పోర్ట్స్‌లో గెలుపొందిన హోంగార్డు సిబ్బందికి విజేతలకు జిల్లా ఎస్‌పి బహుమతులు ప్రదానం చేశారు. విధులలో ప్రతిభ కనబరచిన 20 మంది హోంగార్డులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. విధుల్లో ఉంటూ మృతి చెందిన పలువురికి హోంగార్డుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల పత్రం అందజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహకాలు అందజేశారు. సెబ్ అడిషనల్ ఎస్‌పి కృష్ణ కాంత్ పటేల్, అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ టి .సర్కార్, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి జి. నాగబాబు, హోంగార్డ్ డిఎస్‌పి కష్ణమోహన్, ఆర్ఐ లు రమణ, రవికుమార్, పోతులరాజు, శివారెడ్డి, ఆర్ఎస్ఐలు , పోలీస్, హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.


విజేలతకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ఎస్‌పి , హోంగార్డ్ కమాండెంట్

జిజిహెచ్‌లో మూడు బిపిఎల్ యంత్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఇన్‌బిల్ట్ మల్టీ మోడ్ వెంటిలేటర్, మాన్యువల్ అనస్థీషియా బోయాల్స్ ఆపరేటర్ వర్క్‌స్టేషన్ (3బిపిఎల్) ఆధునిక యంత్రాలను ఆసుపత్రి సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డి కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ ప్రారంభించారు. డాక్టర్ వి.వెంకటరంగా రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఇన్ బిల్ట్ మల్టీ మోడ్ వెంటిలేటర్ , మాన్యువల్ అనస్థీషియా బోయాల్స్ ఆపరేటర్ వర్క్‌స్టేషన్ శస్త్ర చికిత్స (3 బి పి ఎల్) అత్యాధునిక మూడు ఆపరేషన్ పరికరాలను ఓటి (ఏ బి, ఓ టి) , ఎంసిహెచ్ గైనిక్ ఓటి, ప్లాస్టిక్ సర్జరీ ఓటి (డిఒటి)విభాగాలలో ఈ అత్యాధునిక పరికరాలను (బిపిఎల్ కంపెనీ మెషిన్లను) ప్రారంభించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆస్పత్రి సర్జికల్ థియేటర్ ఎబి ఓటిలో ఈ మిషన్ వల్ల పేషెంట్‌కు ఆటోమేటిక్ ఆక్సిజన్ సరఫరా , శ్వాస తీసుకోవడంలో నిమిషానికి ఆక్సిజన్ సరఫరా ఎంత కావాలో ఆటోమేటిక్‌గా ఈ మిషన్ జనరేట్ చేయనున్నట్లు తెలిపారు. శ్వాస నాళాలలో ఎంత గాలి , బ్లడ్ ప్రెజర్ కావాలో ఆటోమేటిక్‌గా తీసుకునే సదుపాయం ఈ మిషన్‌లో ఉండనున్నట్టు తెలిపారు. ఇన్ బిల్ట్ మల్టీ మోడ్ వెంటిలేటర్ , మాన్యువల్ వెంటిలేషన్‌తో (బిపిఎల్ కంపెనీ) అనస్థీషియా వర్క్ స్టేషన్ తో మూత్ర నాలాలకు సంభందించిన సర్జరిలలో అనస్థీషియా ఇవ్వడానికి ఈ పరికరం చాలా దోహదపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మిషన్ ప్రత్యేకతలు ఒక సంవత్సరం వయస్సు పిల్లలకు కూడా సర్జరీ , ఆక్సిజన్ లెవెల్స్ ఎంత అవసరమో ఆటోమేటిగ్గా జనరేట్ చేయడానికి ఉపయోగపడునున్నట్లు తెలిపారు. ఆస్పత్రికి ఇలాంటి మెషిన్లకు కొనుగోలు చేయడానికి కలెక్టర్ అనుమతులు మంజూరు చేసిన అనంతరం వీటిని తొందరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ మిషన్ల కొనుగోలులో అనుమతులు మంజూరు చేసిన కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


కర్నూలు జిజిహెచ్‌లో ప్రారంభించిన యంత్రం, సూపరిన్‌టెన్‌డెన్ , ప్రిన్సిపల్, హెచ్ఒడిలు, వైద్యుతు

నాడు నేడు కింద రూ .16.58 కోట్లు విడుదల

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : పాఠశాల మౌలిక వసతుల నిర్వహణ నిధి కింద కర్నూలు జిల్లాలో ఉన్న 728 పాఠశాలలకు రూ.16.58 కోట్ల నిధులు విడుదల చేసినట్లు సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె. వేణుగోపాల్ ఓ ప్రకటనల్లో పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు మాత్రమే ఈ నిధులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంటనే తమ లాగిన్ ద్వారా పనులను చేపట్టినందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 21లోపు పూర్తి చేయాలన్నారు

బాబ్రీ మసీదు కూల్చిన దోషులను శిక్షించాలి : ఎస్‌డిపిఐ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

బాబ్రీ మసీదును కూల్చివేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఎస్‌డిపిఐ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ బాష డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జహంగీర్‌బాష విరసం నాయకులు పినాకపాణి, ఆర్‌టిఐ నాయకులు జయన్న మాట్లాడుతూ బాబ్రీ మసీదును కూల్చివేసిన దోషులను ఇప్పటివరకు శిక్షించకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఆందోళన కారులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

-ఈ తాండ్రపాడులో రేషన్ పంపిణీ సమస్యకు

-పరిష్కారం చూపిన అధికారులు

-టిజివి నగర్,ఇందిరమ్మ కాలనీలకు ప్రత్యేక వాహనం ఏర్పాటు

-హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ పంపిణీ వాహనాలు(ఎండియు) ద్వారా చేపట్టాల్సిన రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పేద ప్రజలకు అధికారులు ఎట్టకేలకు తిరిగి అందుబాటులోకి తెచ్చారు. కర్నూలు మండలం ఈ తాండ్రపాడు గ్రామంలోని టిజివినగర్, ఇంద్రమ్మ కాలనీలలో ఎండియు వాహనం గత నాలుగేళ్లుగా రాక పోకలను ఆపేసింది. దీనిపై గత నెల 8న ప్రభుత్వ లక్ష్యం అపహాస్యం శీర్షికతో కథనాన్ని ప్రజాశక్తి జిల్లా ఎడిషన్ పతాక శీర్షికలో ప్రచురించింది. దీనిపై జెసి నారపురెడ్డి మౌర్య స్పందిస్తూ ఈ సమస్యతో పాటు జిల్లాలో ఎక్కడా ఈ సమస్య తలెత్తరాదని తక్షణమే సదరు సమస్యను పరిష్కరించాలని వీడియో కాన్ఫరెన్స్‌లో మండల అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కర్నూలు రూరల్ తహశీల్దారు శివరాముడు ఆదేశాల మేరకు డిప్యూటీ తహశీల్దారు, విఆర్‌ఒలు సమస్యను అధ్యయనం చేసి ఎండియు వాహనం ఏర్పాటుకు ప్రత్యామ్నాయంగా టిజివి నగర్, ఇందిరమ్మ కాలనీ పేద ప్రజల కోసం ప్రత్యేకంగా వాహన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. వారి వెంట స్థానిక సర్పంచి పి.బాలపీర కూడా ఉన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు అధికారుల స్పందనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యువనేత ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, అర్హత ఉండి జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు రాని పేద కుటుంబాలకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, యువనేత వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక రాఘవేంద్రపురంలోని సచివాలయం-3లో వైసిపి నాయకులు జి.భీమిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి భీమయ్యతో కలిసి 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. వైసిపి నాయకులు బొంబాయి శివ శాలువా, పూలమాలలు వేసి వారికి స్వాగతం పలికారు. గడపగడపకు తిరుగుతున్న సమయంలో పలువురు తమకు ఇంటి స్థలం రాలేదని ఎమ్మెల్యే, యువనేత దృష్టికి తీసుకొచ్చారు. త్వరలో ముఖ్యమంత్రితో మాట్లాడి భూమిని కొనుగోలు చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బిజిల మల్లమ్మ అనే వృద్ధురాలి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం కింద రూ.5 వేల నగదును అందజేశారు. ముల్లా షేకున్ బీ గుడిసె శిథిలావస్థకు చేరడాన్ని చూసిన వై.ప్రదీప్ రెడ్డి రేకుల షెడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. గతంలో వైసిపిలో ఉన్న అశోక్ రెడ్డి ఇంటి స్థలాల ఇచ్చే సమయంలో కొంతమందికి స్థలాలు అవసరం లేదని చెప్పారని, ఆయన మాటలు నమ్మి మోసపోయామని, మళ్లీ ఇప్పుడు ఆయనే టిడిపి తరపున ప్రచారం చేయడానికి వస్తున్నారని, అలాంటి వారి మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున తన ఇంటికి చేరుకున్న ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. మండల నాయకులు పెద్దోలు బంట్ల శివ, ఎంపిడిఒ మణిమంజరి, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, ఎపిఎం జయశ్రీ, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి వెంకటేష్ షెట్టి పాల్గొన్నారు.

కౌతాళం: 'మీ ఇంటికొచ్చాం.. సమస్యలు చెప్పండి.. పరిష్కరించుకుందాం' అని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సతీమణి జయమ్మ కోరారు. కౌతాళంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' చేపట్టారు. ఉప్పర వీధి, ఆర్టర వీధి, మండలో వీధి, ఆయా కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు స్థానిక శ్రీ గురుడు ఖాదర్ లింగ స్వామి దర్గాలో పూజలు నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, ఉప సర్పంచి తిక్కయ్య, నాయకులు వెంకటరామిరెడ్డి, అవతారం, సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, వడ్డే రాముడు, చౌదరి బసవరాజ్, భీమేష్, అబ్దుల్ సమద్, శివ, హళ్ళి చెన్నప్ప, సిద్ధన్న గౌడ్, సాధిక్ బాష, రౌడూరు నర్సారెడ్డి పాల్గొన్నారు.

ఉత్తి మాటలు వద్దు రెడ్డి

- ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవించిన స్థానికులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్



ఎమ్మెల్యేకు సమస్యలు చెబుతున్న శివన్న

'ఉత్తి మాటలు వద్దు రెడ్డి. పని చేసి చూపించండి. గ్రామంలో ఇల్లు నిర్మించుకొని 14 ఏళ్ల అవుతున్నా కనీసం తాగడానికి నీరు దొరకక, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీలు లేక అవస్థలు పడుతున్నాం' అని స్థానిక మహిళ శివమ్మ ఎమ్మెల్యే ముందు వాపోయారు. బుధవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి గ్రామస్తులు సమస్యలు వివరించారు. గ్రామంలో కనీసం తాగడానికి నీరు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీలు, ఇంటి పట్టాల సమస్య వేధిస్తోంది, ఇవి ఎప్పటికి పరిష్కరిస్తారని ఎమ్మెల్యేను గ్రామస్తులు నిలదీశారు. ఎమ్మెల్యే చిరునవ్వు నవ్వుకుంటూ త్వరలో పరిష్కరిస్తామని సమాధానం చెబుతూ ముందుకు వెళ్లిపోయారు. గ్రామంలో సరైన డ్రైనేజీలు లేక మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో దోమలు వృద్ధి చెంది అనారోగ్యానికి గురవుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

తాగునీరందించేందుకు ఎమ్మెల్యే దృష్టి

- వైసిపి మండల ఇన్‌ఛార్జి మురళీ మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

కోసిగి వాసులకు త్వరలోనే తాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వైసిపి మండల ఇన్‌ఛార్జి పి.మురళీ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం కోసిగిలోని 3వ వార్డు ఎస్సీ కాలనీ నుంచి కొండ గద్ద వరకు దాదాపు రూ.3 లక్షల పంచాయతీ నిధులతో పైపు లైన్ ద్వారా తాగునీరందించే పథకాన్ని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచి అయ్యమ్మతో కలిసి మురళీ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బుగ్గన చెరువు నుంచి ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరందించేందుకు ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఎంపిపి ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నరసింహులు, డి.మంగమ్మ, ఎన్.నాగరాజు, షౌఖత్ అలీ, బుళ్లి నరసింహులు, మాణిక్యరాజు, ఉస్మాన్, హోళగుంద కోసిగయ్య, బసిరెడ్డి, బండ్ల గోవిందు, సోఫీ, మల్లికార్జున గౌడ్, ఎరుకుల లక్ష్మన్న, శివారెడ్డి, రియాజ్ పాల్గొన్నారు.

భూ హక్కు పథకం.. చరిత్రాత్మకం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కౌతాళం

అసైన్‌మెంట్ భూమిని స్వాధీనం చేసుకుని, ఆ భూమిపై రైతుకు హక్కు కల్పించడం చరిత్రాత్మకమని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. బుధవారం వైసిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో భూ పట్టాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 20 ఏళ్ల క్రితం ప్రభుత్వ భూమిని పొందిన రైతులకు ఆ భూమిపై ఎలాంటి హక్కు ఉండేది కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ రైతులకు భూ పట్టాలు పంపిణీ చేసి భూ హక్కును కల్పించారని తెలిపారు. ఆ భూమిపై రైతులు పూర్తి హక్కు కలిగి క్రయవిక్రయాలు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

టిడిపి నాయకుల మాటలు నమ్మొద్దు

టిడిపి నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తెలిపారు. గతంలో రైతు రుణమాఫీ, పొదుపు రుణాల మాఫీ వంటి హామీలిచ్చి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పార్టీ గుర్తుతో గెలవని తిక్కారెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తామని సవాలు విసరడం ఆయన విజ్ఞతకే వదిలేస్తామన్నారు. ప్రజల ఆశీర్వాదాలు ఉన్నంత వరకు తన గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ప్రజల సహకారంతో నాలుగో సారి కూడా ఎమ్మెల్యేగా గెలిచి తమ సత్తాను చాటుతామని తెలిపారు. ఎంపిపి అమ్రేష్, వైసిపి నాయకులు దాట్ల కృష్ణంరాజు, దేశాయి ప్రహ్లాద చారి, వీర సేనా రెడ్డి, ఎస్ఆర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామన్న గౌడ్, చెన్నప్ప, సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, గోపాల్ రెడ్డి, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, ఎంపిడిఒ సుబ్బరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న వేణుగోపాల్

కృషితో ఏదైనా సాధ్యం

- మండల ప్రత్యేకాధికారి డాక్టర్ వేణుగోపాల్

ప్రజాశక్తి - చిప్పగిరి

అధికారుల కృషితోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ కె.వేణుగోపాల్ తెలిపారు. బుధవారం మండల కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ కొండయ్య ఆధ్వర్యంలో 'ఆడుదాం ఆంధ్ర', జగనన్న గృహ నిర్మాణాలు వంటి వాటిపై పంచాయతీ కార్యదర్శులు, పిఇటిలు మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలంటే ప్రతి అధికారి తమ పరిధిలోని అంశాలను పూర్తిగా తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ క్రీడాకారులను వెలికి తీసే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఏ ఒక్కరూ అశ్రద్ధ చేయకుండా 'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయాలని కోరారు. క్రీడల నిర్వహణకు మైదానాలను పరిశీలించారు.

చిప్పగిరి ఉన్నత పాఠశాల, కెజిబివిలో ఆకస్మిక తనిఖీ

చిప్పగిరి ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కింద జరుగుతున్న అభివృద్ధి పనులను, మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కెజిబివి పాఠశాలలో బాలికలతో కలిసి భోజనం చేశారు. విద్యా బోధన, భోజనం ఎలా చేస్తున్నారు, బాగుందా లేదా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జెసిడిఒ సునీత, ఎంఇఒలు సావిత్రమ్మ, బాల నాయుడు, ఇఒఆర్‌డి బాలన్న, ఎపిఒ మాధవ శంకర్, పిఇటి జానకి, ప్రధానోపాధ్యాయులు లతీఫ్, కెజిబివి ప్రిన్సిపల్ సౌజన్య, ఎంఆర్‌సి అధికారులు శ్రీను, నెట్టికల్లు పాల్గొన్నారు.

'సాగులో ఉన్న భూమిని ఆన్‌లైన్ చేసుకున్నారు'

దేవనకొండ : సాగులో ఉన్న భూమిని ఆన్‌లైన్ చేసుకున్నారని, తనకు న్యాయం చేయాలని ఆ గ్రామానికి చెందిన మహిళా రైతు సుంకులమ్మ కోరారు. బుధవారం తహశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలోని జిల్లెడు బుడకల రెవెన్యూ పరిధిలో మాదాపురం గ్రామ శివారులో గత 30 ఏళ్ల నుంచి 432/2ఎ సర్వే నెంబర్‌లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగులో ఉన్నామని తెలిపారు. దేవనకొండకు చెందిన ఓ వ్యక్తి ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డులో నమోదు చేసుకున్నారని చెప్పారు. తహశీల్దార్ స్పందిస్తూ... సంబంధిత ఆక్రమణదారునికి నోటీసులు జారీ చేసి ఆన్‌లైన్ నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు.

'పేదల పక్షపాతి వైసిపి ప్రభుత్వం'

ప్రజాశక్తి - ఆదోని

ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతిగా నిలిచారని మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా తెలిపారు. బుధవారం ఆదోనిలోని 8వ వార్డులో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజల ఆశీస్సులతో 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా, వై.సాయి ప్రసాద్ రెడ్డి ఆదోని ఎమ్మెల్యే అవుతారని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, నాగరాజ్ బాబు, తారానాథ్, ఎల్లప్ప, ప్రసాద్, చిన్న, నల్లారెడ్డి పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలం సుంకేశ్వరి గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వాలంటీర్లకు, బూత్ కన్వీనర్లకు కిట్లు పంపిణీ చేశారు. సర్పంచి ముక్కరన్న, మాజీ ఎంపిటిసి రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. **ఆస్పరి** మండలంలోని ముత్తుకూరు గ్రామంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడారు. ముత్తుకూరు గ్రామానికి రూ.30,99,08,694తో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును, వైసిపి జెండాను ఆవిష్కరించారు. వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, సర్పంచి తోయజాక్షప్ప, సొసైటీ సిఇఒ అశోక్, నాయకులు వేణు, చంద్ర, మనోహర్ రెడ్డి, రాజన్న గౌడ్, కౌలుట్ల, తిమ్మప్ప పాల్గొన్నారు.

వైభవంగా పీఠాధిపతుల పూర్వాశ్రమ కుమార్తె వివాహం

- వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల పూర్వాశ్రమ రెండో కుమార్తె, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పండిత కేసరి మహామహోపాధ్యాయ బిరుదాంకితులు డాక్టర్ రాజా ఎస్.గిరియాచార్యుల మనవరాలు అభిజ్ఞ, శ్రీష జోష్ వివాహ వేడుకలు వైభవంగా జరిగాయి. బుధవారం స్థానిక హెచ్ఆర్‌బి కల్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పండితుల వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఒక్కటైన జంటను తలంబ్రాలతో ఆశీర్వదించారు. దేశ అటార్నీ జనరల్ వెంకటరమణి, కర్ణాటక హైకోర్టు జడ్జీలు జస్టిస్ దినేష్ కుమార్, జస్టిస్ శ్రీషానంద, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు వై.సీతారామిరెడ్డి, ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, పూజారి వ్యాసరాజాచార్, లక్ష్మీకాంత రెడ్డిలు వధూవరులను ఆశీర్వదించారు. గిరియాచార్యులను ప్రముఖులు పలకరించి ఆశీస్సులు పొందారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న వారికి ఎలాంటి అసౌకర్యమూ కలుగకుండా శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, గోరుకల్లు కృష్ణస్వామి, వాజీంద్ర ఏర్పాట్లు చేశారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

సమస్యలు పరిష్కరించాలి

- అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీల వినతి

ప్రజాశక్తి - కోసిగి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించి తమ సమస్యలు పరిష్కరించేలా చూడాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బుధవారం కోసిగిలో ప్రభుత్వంపై నిరసన చేపట్టారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంగన్వాడీ యూనియన్ మంత్రాలయం ప్రాజెక్టు అధ్యక్షులు హెబ్సిబా రాణి, లుసమ్మ, సిఐటియు మండల కార్యదర్శి రాముడు, రైతుసంఘం మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఈనెల 8 నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు లుసమ్మ, వరలక్ష్మి, దేవి, యు.లక్ష్మి, ఉమా దేవి, నాగమణి, రాణి, లక్ష్మి పాల్గొన్నారు. **ఆదోని**లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, లక్ష్మి, ఉమా మహేశ్వరి, భారతి పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి : అంగన్వాడీ సమస్యలపై 8న జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా సమితి సభ్యులు పి.జానకి, పట్టణ గౌరవాధ్యక్షులు టి.వీరేష్ కోరారు. ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వినతిపత్రం అందజేశారు. సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు ఎస్.సుదర్శన్, కల్లుబావి రాజు, సహాయ కార్యదర్శులు కుమార్ స్వామి, ఎ.విజయ్, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి బి.వెంకన్న, షేక్షావలీ, అంగన్వాడీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఈరమ్మ, శారద, నాయకులు ప్రభావతి, గీతాదేవి పాల్గొన్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం'

ప్రజాశక్తి - ఆదోని



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్నేహ క్లినిక్ వైద్యులు సోమశేఖర్ సూచించారు. బుధవారం పట్టణంలోని బిఎన్ టాకీస్ రోడ్డులో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డెంగీ, మలేరియా, చికున్ గున్యా వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. వాటి బారిన పడకుండా ముందస్తుగా హోమియోపతి మందులు వాడాలని తెలిపారు. ప్రతి సీజన్‌లో తమ క్లినిక్ ఆధ్వరంలో ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు.

బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ : టిడిపి

ఎమ్మిగనూరు : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని 4వ వార్డు టిడిపి కౌన్సిలర్ ఈ.రామదాసు గౌడ్, టిడిపి 7వ వార్డు ఇన్‌ఛార్జీ అంబేద్కర్, సీనియర్ నాయకులు వై.గంగన్న తెలిపారు. బుధవారం 7వ వార్డులో 'బాబు ష్యూరిటీ, భవిషత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి పాలనలో అవినీతి పెరిగిందని, అరాచక పాలనను ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. టిడిపి నాయకులు నాగరాజు, భీమ గౌడ్, వీరేష్, మల్లికార్జున, ఉరుకుంద పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో ముందుకు

- వైసిపి జిల్లా కోశాధికారి మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి- దేవనకొండ

ఆపదలో ఉన్న వారికి సేవా దృక్పథంతో సహకారం అందించేందుకు అందుబాటులో ఉంటామని వైసిపి జిల్లా కోశాధికారి తెర్నేకల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేవనకొండ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొద్దిరోజుల క్రితం ఎస్సీ కాలనీలో విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధమైన ఎద్దు రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కష్టంలో ఉన్న పేదలను ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు. తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, ఉప సర్పంచి భర్త బెల్ ఈరన్న, ఎంపిటిసి నామాల శ్రీనివాసులు, వార్డు సభ్యులు బడే సాబ్, తిమ్మప్ప, ఎంపిటిసి మహేష్, వైసిపి నాయకులు బంగి వీరభద్ర పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళి

ప్రజాశక్తి - మంత్రాలయం

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, అంటరానితనం, కులవివక్ష వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేశారని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్, జైభీమ్ ఎంఆర్‌పిఎస్, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎమ్‌డి.అంజిబాబు, ఉపాధ్యక్షులు జయరాజు, జైభీమ్ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ దేవపుత్ర మాదిగ మాట్లాడారు. ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కోసం అంబేద్కర్ పోరాడారని తెలిపారు. కెవిపిఎస్ నాయకులు ప్రాణేష్, ఆంధ్రయ్య, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ చిలకలడోన నాయకులు భాస్కర్, రంగన్న, నవీన్ కుమార్, చిన్న, జైభీమ్ ఎంఆర్‌పిఎస్ నాయకులు సురేష్ సుమాల, రామకృష్ణ, అనిల్ కుమార్, మారెప్ప, పోతప్ప, శాంతి, ప్రకాష్, జిన్నోడు, జయపాల్, తోటయ్య, హనుమప్ప పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, టిడిపి కురువ సాధికారిక కమిటీ సభ్యులు, అడ్వకేట్ కెటి.మల్లికార్జున, ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, తెలుగు మహిళా నాయకులు గోకారమ్మ, మల్కాపురం పురుషోత్తమ రెడ్డి, ఎరుకుల మారెన్న, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బర్, మేటీ వలీ బాష, ఆఫ్గాన్ వలిబాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, సప్లయర్స్ బంగారప్ప, అల్వాల ప్రసాద్, జైపాల్, పందికోన సురేష్, జాలవాడి ఏసన్న, టిడిపి మండల నాయకులు బోయ శ్రీనివాసులు, పాపారాయుడు, సోమప్ప, మార్క్, వెంకటేష్ పాల్గొన్నారు. **నందవరం** మండలం హాలహర్వి గ్రామంలో సర్పంచి మునెమ్మ, తిమ్మప్ప, బజారి, తలారి గోరంట్ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసప్ప, నియోజకవర్గ అధ్యక్షులు మధుబాబు హాజరయ్యారు. నందవరంలో జైభీమ్ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు చిక్కం జానయ్య ఆధ్వర్యంలో బస్టాండ్‌లో నివాళులర్పించారు. దుబ్బ గోరంట్ల, లెవెల్ గోరంట్ల, ఎర్రిస్వామి, రాజశేఖర్, ఉరుకుంద, ఎర్రోడు, ఈరన్న, తిక్కన్న, నాయకులు శాంతి పాల్గొన్నారు. **హోళగుంద**లో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ సిహెచ్.నాగరాజు, దళిత సమైక్య మండల అధ్యక్షులు నల్ల మల్లేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీనియర్ పాత్రికేయులు అమీర్ సాబ్, పెద్ద హ్యేట విరుపాక్షి, రవికాంత్, ఈ.నాగరాజ్ గౌడ్, గజ్జహళ్లి విశ్వనాథ్, సమతగిరి మంజునాథ్, సాయి బేస్, మధు, నజీర్ బాష, మహేష్ గౌడ్, సమాజ సేవకుడు ఈరన్న, బుడగ జంగాల నాయకులు రామాంజనేయులు, ముగ్గు గోవిందు, రామదాసు పాల్గొన్నారు. **దేవనకొండ** బస్టాండ్ సమీపంలో వైసిపి జిల్లా మహిళా అధ్యక్షులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కాలనీలో విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధమైన దళిత రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి 150 కిలోల బియ్యాన్ని అందించారు. ఎంపిటిసి తపాల శ్రీనివాసులు, తెర్నేకల్ మాజీ సర్పంచి రాజన్న పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు ఎన్‌వి.రామాంజనేయులు, బేతాళ బడేసాబ్, శ్రీధర్ నాయుడు, తిరుపతయ్య నాయుడు, పూజారి చంద్రశేఖర్, అడ్వకేట్ వెంకటేశ్, రమేష్ నాయుడు, మిన్నెల్లా, కొత్తింటి ఫక్రుద్దీన్, గౌ వు ం డా రహమతుల్లా, షాషా వలీ, హరి కృష్ణ పాల్గొన్నారు.



మంత్రాలయంలో మాట్లాడుతున్న నాయకులు

ఎంబి చర్చి నుంచి ఖబరుస్తాన్ రోడ్డు అధ్వానం


- కమిషనర్‌కు టిడిపి వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పట్టణంలో ఎంబి చర్చి నుంచి ఖబరుస్తాన్ వరకు రోడ్డు అధ్వానంగా ఉందని, బిటి రోడ్డును నిర్మించడంలో వైసిపి ప్రభుత్వం, ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి విఫలం చెందారని టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న విమర్శించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలోని మిలటరీ కాలనీ, అబ్బాస్ టాకీస్, హెచ్‌బిఎస్ కాలనీ, ఎల్ఐసి రోడ్లను బిటి రోడ్లుగా అభివృద్ధి చేశారని తెలిపారు. దళితవాడల్లో ఎంబి చర్చి నుంచి ఖబరుస్తాన్ రోడ్డు వేయడంలో అధికారులు, ఎమ్మెల్యే వివక్షత చూపుతూ, నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెల 25 క్రిస్మస్ లోపు బిటి రోడ్డు వేయకపోతే దళితవాడల ప్రజలతో మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. కమిషనర్ మాట్లాడుతూ... కలుగొట్ల రోడ్డు ఆర్అండ్‌బి పరిధిలోకి వస్తుందా, లేక మున్సిపల్ పరిధిలో ఉందా అని సర్వే చేసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతామని హామీ ఇచ్చారు. వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, తెలుగు మహిళా నాయకులు గోకారమ్మ, మల్కాపురం పురుషోత్తం రెడ్డి, ఎరుకుల మారెన్న, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బర్, మేటీ వలి బాష, ఆఫ్గాన్ వలీ బాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, సప్లయర్స్ బంగారప్ప, అల్వాల ప్రసాద్, జగతాప్ జైపాల్, పందికోన సురేష్, జాలవాడి ఏసన్న, టిడిపి మండల నాయకులు బోయ శ్రీనివాసులు, పాపారాయుడు, సోమప్ప, మార్క్ పాల్గొన్నారు.





అంబేద్కర్ కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు

మిర్చి రైతును దోచేస్తున్నారు..

- రింగైన ట్రేడర్స్, వ్యాపారులు
- చోద్యం చూస్తున్న అధికారులు
- గిట్టుబాటు ధర లేక వెనుదిరుగుతున్న రైతులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మిర్చి మార్కెట్ యార్డులో దోపిడీకి మిర్చి కొనుగోలు దారులు తెర లేపారు. ట్రేడర్స్ అందరూ రింగుగా ఏర్పడి మిర్చి రైతన్నను మోసం చేస్తున్నారు. వ్యయ, ప్రయాసలకు ఓర్చి పంట పండిస్తే మార్కెట్లో గిట్టుబాటు ధరలేక, పెట్టిన పెట్టుబడి చేతికి రాక రైతన్న విలవిలలాడుతున్నాడు. మరో వైపు ప్రకృతి వైపరీత్యాలు, అతివృష్టి, అనావృష్టి వల్ల తీవ్రంగా కుంగి పోతున్నాడు. ఆదుకోవలసిన ప్రభుత్వాలు, అధికారులు చోద్యం చూస్తున్నారు. గిట్టుబాటు ధర లేక మార్కెట్ నుంచి రైతులు వెనుదిరుగుతున్నారు.. నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతన్నను నిలువు దోపిడీ చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో పండించిన మిర్చిని గుంటూరు మార్కెట్కు వెళ్లనివ్వకుండా స్థానికంగానే మిర్చిని కొనుగోలు చేసేలా ప్రభుత్వం టెక్కె మార్కెట్ యార్డ్లో మిర్చి యార్డును ప్రారంభించింది. ట్రేడర్స్తో అధికారులు మాట్లాడి ఇక్కడే మిర్చి మార్కెట్ జరిగేలా, గుంటూరు మిర్చి మార్కెట్ యార్డులో ఎంత ధర ఉందో అదే ధర ఇక్కడే ఇచ్చేలా మొదట్లో అధికారులు చర్యలు చేపట్టారు. కానీ రాను రాను అధికారుల పర్యవేక్షణ లోపంతో మార్కెట్లో మిర్చి ధరలు పడిపోతున్నాయి. గుంటూరులో కిలో మిర్చి ధర రూ.250 నుండి రూ.300 వరకు పలుకుతుంటే నంద్యాల మిర్చి యార్డులో మాత్రం కేవలం రూ.150 నుండి రూ.170, రూ.200 లోపే ధర నిర్ణయిస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారనే అభిప్రాయం మిర్చి రైతుల్లో వ్యక్తం అవుతుంది. కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు కుమ్మక్కై ఒకే ధర నిర్ణయించి వేలం పాట పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గిట్టుబాటు ధర వస్తుందనే ఆశతో మిర్చి రైతులు నెలలు తరబడి గోదాముల్లో దాచుకున్న పంటను సరైన ధరకు అమ్ముకుందామని మార్కెట్కు తెస్తే గిట్టుబాటు ధర ఉండటం లేదని రైతన్న వాపోతున్నారు. బుధవారం ఇదే పరిస్థితి కనిపించింది. తమ మిర్చిని అమ్ముకుందామని మార్కెట్ యార్డ్కు తెస్తే కమీషన్ ఏజెంట్లు, వ్యాపారులు కుమ్మక్కై నిలువు దోపిడీ చేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. గిట్టుబాటు ధర లేక పోవడంతో మార్కెట్ యార్డ్కు తాము తెచ్చుకున్న మిర్చి పంటను తిరిగి తీసుకెళ్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం దృష్టి సారించి రైతన్నకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



మిర్చిని వెనక్కి తీసుకుపోతున్న రైతులు

ఇష్టానుసారంగా ధర అడుగుతున్నారు



పండించిన మిర్చి పంటను అమ్ముకుందామని మార్కెట్ యార్డుకు తెస్తే వ్యాపారస్తులు తమకు నచ్చినట్లు ఇష్టాను సారంగా ధర అడుగుతున్నారు. కిలో మిర్చి 170 రూపాయలకు అడగడం బాధ వేస్తుంది. గుంటూరులో మిర్చి మార్కెట్ యార్డ్లో దాదాపు రూ.220 నుండి 250 వరకు ధర పలుకుతుంటే, నంద్యాల మిర్చి యార్డ్లో మాత్రం ధరలు దారుణంగా ఉన్నాయి. గోడౌన్ లో 9 నెలల నుండి దాచుకున్న పంటను మార్కెట్లో ధరలు ఉన్నాయి కదా అని బయటికి తెస్తే మరి కష్టాలు వ్యాపారస్తులు అడగడం బాధేస్తుంది. గోడౌన్ నుండి ఈడికి తేవడం ధర లేకపోతే నుండి గోడౌన్కు తీసుకుపోవడం వల్ల మాకు ఆటో ఖర్చులు భారం పడుతుంది కానీ ధరలు మాత్రం పెరగడం లేదు. అధికారులు స్పందించాలి.

- వాల్మీకి, మిర్చి, పేరూరు గ్రామం.

రైతులు వెనక్కి తీసుకెళ్లవచ్చు



మిర్చి మార్కెట్ యార్డ్లో మిర్చికి సరైన ధర లేకుంటే రైతులు తమ ఉత్పత్తులను వెనక్కి తీసుకొని వెళ్లవచ్చు. గుంటూరులో కూడా ధరలు తక్కువనే ఉన్నాయి. రింగ్ అయితే వ్యాపారులే నష్టపోతారు. కాబట్టి ఎలాంటి రింగ్ అయ్యే అవకాశాలు లేవు.

- కల్పన, గ్రేడ్2 మార్కెట్ యార్డు కార్యదర్శి.

మానవాళికి మార్గదర్శి అంబేద్కర్

- శాసనమండలి సభ్యులు ఇసాక్ బాషా - జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మానవాళికి మార్గదర్శిగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిలిచారని శాసనమండలి సభ్యులు ఇసాక్ బాషా పేర్కొన్నారు. బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా స్థానిక బొమ్మల సత్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శాసనమండలి సభ్యులు ఇసాక్ బాషా, జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం వల్ల దేశంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుభిక్షంగా ఉందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడిచి దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ఎన్నో అవమానాలు, ఇబ్బందులు, కష్టాలను ఎదుర్కొని పేదరికం నుండి వచ్చిన అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, బిసి ,ఎస్టీ మైనారిటీలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడానికి మనమందరం పునరంకితం కావాలని కోరారు. **నంద్యాల రూరల్ :** దళిత బహుజనుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లులర్పించారు. మాల మహానాడు రాష్ట్ర గౌరవఅధ్యక్షులు మేకల లింగ స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఆర్ కుమార్, రాష్ట్ర మహిళా నాయకురాలు గుర్రం లక్ష్మి, సంత జూటూరు మాజీ సర్పంచ్ బోనాల వేదనాయకం, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** ప్యాపిలిలోని వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే కలుచట్ల రోడ్డులో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. జెడ్పిటిసి శ్రీరాంరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బోర మల్లికార్జునరెడ్డి, వ్యవసాయ సలహా మండల చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సోమశేఖర్, బాబాసాహెబ్, ఇమాముద్దీన్, దినేష్ రెడ్డి, జయరామయ్య, రామ్మూర్తి, రంగన్న, బాలరంగన్న, ఆర్సి మద్దిలేటి, రామచంద్రుడు, దేవేంద్రప్ప, అచ్చన్న, మధు, శీను, సుంకన్న తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్లో అంబేద్కర్ చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల నాయకులు మాబాష, సుధాకర్, నాయకులు సురేంద్ర, గణపతి, నూర్ అహమ్మద్, ఆటో యూనియన్ నాయకులు మల్లయ్య, జబిల్లా, సలీం, రమణ అలీ, షైక్ షా, రమేష్, సయ్యద్ బాష, చిన్న పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడులో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీడీవో గోపికృష్ణ, సామాజిక రాయలసీమ రాష్ట్ర సాధన నాయకులు డాక్టర్ నాగన్న, బీసీ సంఘం ఐక్య సంఘం అధ్యక్షులు గట్టు శంకర్ గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ఆర్ గోపాల్, మిగతా 6వ పేజీలో..

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్, సిఐటియు డిమాండ్
- జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు వినతులు అందజేత



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల

అనేక సేవలందిస్తున్న అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.నిర్మలమ్మ, ఎం.నిర్మలమ్మ, జిల్లా కార్యదర్శి పి. నాగరాణి ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు టి.సునీత, జి.రమణమ్మలు డిమాండ్ చేశారు. అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంగన్వాడీల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాజ్యాంగ హక్కులను వినియోగించుకొని తమ న్యాయమైన సమస్యల్ని పరిష్కరించుకునేందుకు ఈ నెల 8 నుండి అంబేద్కర్ సాక్షిగా నిరవధిక సమ్మెకు సిద్ధమయ్యామనిచెప్పా రు. అనంతరం బొమ్మల సత్రంలో మానవహారం నిర్వహించి ఐక్యతను చాటారు. కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు వసంతమ్మ, ప్రసన్న, మల్లేశ్వరి, సరస్వతి, రాధాకృష్ణ వేణి, రేవతి, జ్యోతి, వనిత, కొండమ్మ వివిధ సెక్టార్ల లీడర్లు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ఎపి అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకురాలు పద్మావతి, నాగమణి, అంగన్వాడీలతో కలిసి సిఐటియు జిల్లా కార్యదర్శి వి.బాల వెంకట్ అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేశారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం జరిగే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరుతూ చాగలమర్రి తహశీల్దారుకి, ఎస్ఐకి వినతి అందజేశామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు పద్మావతి, రాజమ్మ, పద్మావతి, సువర్ణ, రెహనా, సుధా, సంజీవమ్మ, రజిని, రాధా, కళ్యాణి, రామ సుబ్బమ్మ, నాగలక్ష్మి, శ్రీలక్ష్మి, శోభారాణి, తిరుమల దేవి, వెంకటసుబ్బమ్మ, సుమతి పాల్గొన్నారు. **కొత్తపల్లి :** అంగన్వాడీల సమస్యలు మిగతా 6వ పేజీలో..

ఓటరు దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలి

- బిఎల్ఓలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎన్నికల సంఘం సూచించిన ధ్రువపత్రాలు సమర్పించిన తరువాతే ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని, సంబంధిత పత్రాలను దస్త్రం చేసి ఉంచాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ బూతు స్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆళ్లగడ్డ లోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ శ్రీనివాసులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్, బిఎల్ఒలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాకు సంబంధించి పలు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో కొత్తగా నమోదుకు ఫారం 6, తొలగింపుకు ఫారం 7, మార్పులు చేర్పులకు ఫారం 8 దరఖాస్తులను ఓటర్ల నుంచి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించా లన్నారు. ఓటుకు సంబంధించి అన్ని ధృవపత్రాలు సమర్పించాకే వాటిని అన్నింటిని ఫైల్ చేసి ఓటర్ల జాబితాలో ఓటు నమోదు చేయాలన్నారు. మరణించిన ఓటర్లకు ఎలాంటి ధ్రువపత్రాలు లేని పక్షంలో పంచనామా తీసుకొని పేరును తొలగించా లన్నారు. ఆన్లైన్లో స్వీకరించిన దరఖాస్తులను, లిఖిత పూర్వకంగా అందిన దరఖాస్తులను ఎన్నికల నిబంధన మేరకు పూర్తిస్థాయి సమాచారాన్ని ప్రోఫార్మాలో పూరించా లన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డెమోకు ఉంచిన ఈవీఎంలను పరిశీలించి సిబ్బందికి మార్గదర్శకాలు చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల పనితీరుపై బిఎల్ఒలకు, రాజకీయ పార్టీ నాయకులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను నేరుగా ఓటర్ల దగ్గరకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పడకండ్ల గ్రామంలో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేపై పరిశీలన నిర్వహించారు. బడి ఈడు పిల్లలు బయట ఎవరైనా ఉంటే బడులలో చేర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆయన నాగిరెడ్డి పల్లె చెంచు కాలనీని సందర్శించారు. కొంతమంది గిరిజనులు తమకు ఇల్లు లేవని కలెక్టర్కు మొరపెట్టుకోగా ఆయన హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్తో మాట్లాడి గృహాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తాహసిల్దార్ హరినాథ్ రావు, కమిషనర్ రమేష్ బాబు, ఎంఈఓ శోభా వివేకవతి తదితరులు పాల్గొన్నారు.



ఈవిఎంలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



పోటీలను ప్రారంభిస్తున్న గుండం సూర్యప్రకాశ్ రెడ్డి

ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని ఆలవకొండ క్రాస్ రోడ్డు వద్ద కాశిరెడ్డి నాయన 28వ ఆరాధన ఉత్సవం సందర్భంగా ఎద్దుల బండలాగుడు పోటీలను కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరికీ ఎద్దుల బండలాగుడు పోటీలంటే చాలా ఉల్లాసంగా ఉంటుందని అన్నారు. అంతకుముందు ఆయన కాశిరెడ్డి నాయన ఆరాధన ఉత్సవంలో పాల్గొన్నారు. న్యూ కేటగిరి పోటీలలో 10 జతల ఎద్దులు పాల్గొన్నాయి. అలాగే భజన పోటీలు, గాడిదల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్కి వెంకటసుబ్బారెడ్డి, ఆకుమల్ల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు కాశీ, ముక్కమల్ల మాజీ సర్పంచి పోచారం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న పీఠాధిపతి

ప్రజాశక్తి - శ్రీశైలం : కార్తీక మాసం సందర్భంగా శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను బుధవారం శ్రీశైల జగద్గురు పీఠాధిపతి 1008వ చెన్నసిద్ధ రామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ముందుగా పీఠాధిపతి ఆలయ రాజగోపురం వద్దకు రాగానే దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేద పండితులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆ తర్వాత ముందుగా స్వామివారిని, అనంతరం అమ్మవారిని దర్శించు కున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని వేద ఆశీర్వచన మండపంలో దేవస్థానం అధికారులు పీఠాధిపతికి వస్త్ర సమర్పణ చేశారు.



పీఠాధిపతికి స్వాగతం పలుకుతున్న ఇఒ తదితరులు

హోంగార్డుల సంక్షేమానికి కృషి : ఎస్పి

- ఘనంగా హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నైపుణ్యతను పెంపొందించుకొని పోలీసులకు ధీటుగా విధి నిర్వహణ చేస్తున్న హోంగార్డుల సేవలు అభినందనీయమని, వారి సంక్షేమానికి కృషి చేస్తానని జిల్లా ఎస్పి కె.రఘు వీర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో 61వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పోలీస్ శాఖలో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్న హోంగార్డ్స్కు అభినందనలు తెలిపారు. సిబ్బందితో పోలిస్తే హోంగార్డులకు అనేక సౌకర్యాలు తక్కువగా ఉన్నా కొన్ని సందర్భాల్లో పోలీసుల కంటే ఎక్కువ సేవ చేస్తుంటారని అన్నారు. జిల్లాలో 496 మంది హోంగార్డ్లు శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ నియంత్రణ, లా ఆర్డర్స్ డ్యూటీ, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో, దేవాలయాలలో భద్రతకు, టెక్నికల్ కేటగిరీలలో పని చేస్తున్నారని చెప్పారు. పోలీస్ స్టేషన్లలో సిబ్బంది కొరత ఉండడం వల్ల వారితో సమానంగా హోంగార్డులు విధులను కూడా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. 1962లో చైనాతో యుద్ధం తర్వాత జనరల్ కరియప్ప సేవా దళాలుగా, ఇన్ఫార్మర్ వ్యవస్థగా ఉన్న దళాలను కేంద్రీకతం చేసి దేశమంతటా హోంగార్డ్స్ అనే వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. యాక్సిస్ బ్యాంకు ద్వారా 3 లక్షల రూపాయలు వాయిదాల పద్ధతిలో చెల్లించే వ్యక్తిగత రుణ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే యాక్సిడెంట్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ కింద రూ.20,000, రూ.5 లక్షలు ఎక్స్ గ్రేసియా, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హోంగార్డ్స్ పిల్లలకు జిల్లాలోని దాదాపు అన్నీ స్కూల్స్లో 20 శాతం ఫీజ్ తగ్గించేలా యాజమాన్యంతో మాట్లాడామన్నారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో కూడా వయోపరిమితి 37 సంవత్సరాల వరకు రిజర్వేషన్ శాతం కల్పించినట్లు చెప్పారు. అర్హత గల హోంగార్డ్స్ అందరూ ఏదైనా ఉద్యోగావకాశాలు వచ్చినప్పుడు ప్రతిభ చూపి మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సర కాలంలో విధి నిర్వహణలో వివిధ కారణాల వలన మరణించిన హెూంగార్డ్స్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని ప్రయోజనాలను అందించడంతో పాటు కారుణ్య నియామకాల ద్వారా వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగాన్ని ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో పలు విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన హెూంగార్డులకు ప్రశంసా పత్రాలను ఎస్పి అందజేసి అభినందించారు. అంతకు ముందు శాంతి ర్యాలీని జిల్లా ఎస్పి ప్రారంభించారు.



హోంగార్డ్లలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న జిల్లా ఎస్పి



వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

రైతుల పక్షపాతి జగనన్న : జడ్పిటిసి

ప్రజాశక్తి - ప్యాపిలి : రైతుల పక్షపాతి సిఎం జగనన్న అని జడ్పిటిసి శ్రీరామరెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి, మాజీ జెడ్పిటిసి దిలీప్ చక్రవర్తి, సర్పంచ్ లక్ష్మీదేవి, వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 4వ సచివాలయ పరిధిలో పల్లెకి పోదాం కార్యక్రమం ఇఓఆర్డి బాలకృష్ణుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంక్షేమాల బోర్డును, వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో నష్ట పోయిన రైతులకు వెను వెంటనే పరిహారం, సీజన్లో పంటలు వేసుకోవటానికి అయ్యే ఖర్చు రైతు భరోసా పథకం ద్వారా సిఎం జగన్మోహన్ రెడ్డి అందజేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, రాజమురళి, చిన్న రామాంజి, కొండయ్య, నిజాం, బోరెడ్డి రఘు, బషీర్, పర్వతం శీను, సోమశేఖర్, ఇమాముద్దీన్, పెద్ది రాజు, సీబిల్లి రంగన్న, సంజీవ రెడ్డి, పెద్దయ్య, పాండు, రమణ పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి : ఎపిఒ

ప్రజాశక్తి - కొత్తపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో పనులు అడిగిన ప్రతి ఒక్కరికి వెంటనే ఉపాధి పనులు కల్పించాలని ఏపీవో రేష్మ తెలిపారు. బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో జాబుకార్డు కలిగిన ప్రతి కుటుంబానికి అడిగిన వెంటనే ఉపాధి పనులు కల్పించాలన్నారు. గ్రావమాల్లో కూలీలు వలసలు వెళ్లకుండా సంబంధిత ఉపాధి సిబ్బంది ముందుగానే పనులు కల్పించాలని ఆదేశించారు. హార్టికల్చర్లో భాగంగా రైతులు నాటుకున్న మొక్కలన్ని బతికాయా లేదా, ఎన్ని మొక్కలు ఉన్నాయో గుర్తించి ఆన్లైన్ ఫోటో అప్లోడ్ చేస్తే మెయింటనెన్స్ వర్తింస్తుందని తెలిపారు. కొత్తపనులను త్వరగా గుర్తించి గ్రామాలలో పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్తో కూలీ మృతి

ప్రజాశక్తి - మిడుతూరు

మిడుతూరు మండలం వీపనగండ్ల గ్రామంలో విద్యుత్ ఘాతంతో వ్యవసాయ కూలీ కురువ బాలన్న (51) మృతి చెందినట్లు ఏఎస్ఐ సుబ్బయ్య తెలిపారు. వివరాలు.. వీపనగండ్ల గ్రామంలో కురువ రాముడు పొలంలో కురువ బాలన్న పొలంలో పొగాకు పనులు పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలి మృతి చెందాడు. బాలన్నకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

సొసైటీ సేవలను వినియోగించుకోవాలి : చైర్మన్

ప్రజాశక్తి - పాములపాడు

వేంపెంట సింగిల్ విండో సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ పెద్ద వెంకటస్వామి కోరారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు రైతు నేస్తం కింద రుణాలు ఇస్తుందని తెలిపారు. అందులో భాగంగా జిల్లా కెడిసిసి చైర్మన్ విజయ మనోహరి వేంపెంట సొసైటీకి కోటి రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఒకటి నుండి ఐదు ఎకరాల లోపల ఉన్న రైతులకు రూ. 10 లక్షలు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో సిఇఒ సునీల్, జెసిఎస్ మండల కన్వీనర్ నాగరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ పెద్ద వెంకటస్వామి

ఆశాల సమస్యలపై 36 గంటల ధర్నా

- జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 14, 15వ తేదీల్లో నంద్యాల కలెక్టరేట్ ఎదుట 36 గంటల ధర్నా చేపడుతున్నట్లు సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు భారతి, వరలక్ష్మిలు తెలిపారు. బుధవారం పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్లో వైద్యాధికారికి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చెల్లించే రూ.10 వేల వేతనంలో నెలకు రూ.3 వేలు విధి నిర్వహణ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. టిఏ, డిఏ చెల్లించడం లేదన్నారు. ఆశాలకు పని భారం ఎక్కువైందని, సమయం, సెలవులు లేవు ఆశా కార్యకర్తలు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. చనిపోయిన ఆశాలకు ఎక్స్గ్రేసియా చెల్లించడం లేదన్నారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆశాలకు సంబంధం లేని పనులు చేయిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. మెటర్నరీ లీవులు ఆశాలకు వర్తింపచేయడం లేదన్నారు. నాసిరకం సెల్ ఫోన్లు సరఫరా చేయడం ద్వారా పని చేసినా లెక్కలోకి రావడం లేదన్నారు. ప్రతినెల గౌరవ వేతనం మొత్తం ఒకటేసారి ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. ఈ నెల 14, 15న నంద్యాల కలెక్టర్ కార్యాలయం దగ్గర చేపట్టే 36 గంటల ధర్నాలో ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఆశా కార్యకర్తలు ఇందిరమ్మ, గౌరీ, అపర్ణ, సుజాత భాయి, తదితరులు పాల్గొన్నారు.



వైద్యాధికారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యువనేత ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం



పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, అర్హత ఉండి జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు రాని పేద కుటుంబాలకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, యువనేత వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక రాఘవేంద్రపురంలోని సచివాలయం-3లో వైసిపి నాయకులు జి.భీమిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి భీమయ్యతో కలిసి 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. వైసిపి నాయకులు బొంబాయి శివ శాలువా, పూలమాలలు వేసి వారికి స్వాగతం పలికారు. గడపగడపకు తిరుగుతున్న సమయంలో పలువురు తమకు ఇంటి స్థలం రాలేదని ఎమ్మెల్యే, యువనేత దృష్టికి తీసుకొచ్చారు. త్వరలో ముఖ్యమంత్రితో మాట్లాడి భూమిని కొనుగోలు చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బలిజ మల్లమ్మ అనే వృద్ధురాలి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం కింద రూ.5 వేల నగదును అందజేశారు. ముల్లా షేకున్ బీ గుడిసె శిథిలావస్థకు చేరడాన్ని చూసిన వై.ప్రదీప్ రెడ్డి రేకుల షెడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. గతంలో వైసిపిలో ఉన్న అశోక్ రెడ్డి ఇంటి స్థలాలు ఇచ్చే సమయంలో కొంతమందికి స్థలాలు అవసరం లేదని చెప్పారని, ఆయన మాటలు నమ్మి మోసపోయామని, మళ్లీ ఇప్పుడు ఆయనే టిడిపి తరపున ప్రచారం చేయడానికి వస్తున్నారని, అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున తన ఇంటికి చేరుకున్న ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. మండల నాయకులు పెట్రోలు బంకు శీను, ఎంపిడిఒ మణిమంజరి, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, ఎపిఎం జయశ్రీ, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు.

కౌతాళం : 'మీ ఇంటికొచ్చాం.. సమస్యలు చెప్పండి.. పరిష్కరించుకుందాం' అని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సతీమణి జయమ్మ కోరారు. కౌతాళంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' చేపట్టారు. ఉప్పర వీధి, అత్తర్ వీధి, మంచాల్ వీధి, ఆయా కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు స్థానిక శ్రీజగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాలో పూజలు నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, ఉప సర్పంచి తిక్కయ్య, నాయకులు వెంకట్రామిరెడ్డి, అవతారం, సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, వడ్డే రాముడు, చౌదరి బసవరాజ్, భీమేష్, అబ్దుల్ సమద్, శివ, హాల్వి చెన్నప్ప, సిద్ధన్న గౌడ్, సాధిక్ బాష, రౌడూరు నర్సారెడ్డి పాల్గొన్నారు.

ఉత్తి మాటలు వద్దు రెడ్డి

- ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవించిన స్థానికులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్



ఎమ్మెల్యేకు సమస్యలు చెబుతున్న శివమ్మ

'ఉత్తి మాటలు వద్దు రెడ్డి. పని చేసి చూపించండి. గ్రామంలో ఇల్లు నిర్మించుకొని 14 ఏళ్లు అవుతున్నా కనీసం తాగడానికి నీరు దొరకక, విద్యుత్ స్తంభాలు, డ్రెయినేజీలు లేక అవస్థలు పడుతున్నాం' అని స్థానిక మహిళ శివమ్మ ఎమ్మెల్యే ముందు వాపోయారు. బుధవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి గ్రామస్తులు సమస్యలు వివరించారు. గ్రామంలో కనీసం తాగడానికి నీరు, విద్యుత్ స్తంభాలు, డ్రెయినేజీలు, ఇంటి పట్టాల సమస్య వేధిస్తోందని, ఇవి ఎప్పటికి పరిష్కరిస్తారని ఎమ్మెల్యేను గ్రామస్తులు నిలదీశారు. ఎమ్మెల్యే చిరునవ్వు నవ్వుకుంటూ త్వరలో పరిష్కరిస్తామంటూ సమాధానం చెబుతూ ముందుకు వెళ్లిపోయారు. గ్రామంలో సరైన డ్రెయినేజీలు లేక మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో దోమలు వృద్ధి చెంది అనారోగ్యానికి గురవుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

తాగునీరందించేందుకు ఎమ్మెల్యే దృష్టి

- వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

కోసిగి వాసులకు త్వరలోనే తాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం కోసిగిలోని 3వ వార్డు ఎస్సీ కాలనీ నుంచి కాశీం గడ్డ వరకు దాదాపు రూ.3 లక్షల పంచాయతీ నిధులతో పైపు లైన్ ద్వారా తాగునీరందించే పథకాన్ని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచి అయ్యమ్మతో కలిసి మురళీ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బుగ్గేని చెరువు నుంచి ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరందించేందుకు ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఎంపిపి ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నరసింహులు, డి.మంగమ్మ, ఎన్.నాగరాజు, షౌఖత్ అలీ, బుళ్లి నరసింహులు, మాణిక్యరాజు, ఉస్మాన్, హోళగుంద కోసిగయ్య, బసిరెడ్డి, బండ్ల గోవిందు, సోఫీ, మల్లికార్జున గౌడ్, ఎరుకుల లక్ష్మన్న, శివారెడ్డి, రియాజ్ పాల్గొన్నారు.

భూ హక్కు పథకం.. చరిత్రాత్మకం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కౌతాళం

అసైన్‌మెంట్ భూమిని స్వాధీనం చేసుకుని, ఆ భూమిపై రైతుకు హక్కు కల్పించడం చరిత్రాత్మకమని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. బుధవారం వైసిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో భూ పట్టాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 20 ఏళ్ల క్రితం ప్రభుత్వ భూమిని పొందిన రైతులకు ఆ భూమిపై ఎలాంటి హక్కు ఉండేది కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ రైతులకు భూ పట్టాలు పంపిణీ చేసి భూ హక్కును కల్పించారని తెలిపారు. ఆ భూమిపై రైతులు పూర్తి హక్కు కలిగి క్రయవిక్రయాలు చేపట్టవచ్చని పేర్కొన్నారు.

టిడిపి నాయకుల మాటలు నమ్మొద్దు

టిడిపి నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తెలిపారు. గతంలో రైతు రుణమాఫీ, పొదుపు రుణాల మాఫీ వంటి ఇచ్చి హామీలిచ్చి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. పార్టీ గుర్తుతో గెలవని తిక్కారెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తామని సవాలు విసరడం ఆయన విజ్ఞతకే వదిలేస్తామన్నారు. ప్రజల ఆశీర్వాదాలు ఉన్నంత వరకు తన గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ప్రజల సహకారంతో నాలుగో సారి కూడా ఎమ్మెల్యేగా గెలిచి తమ సత్తాను చాటుతామని తెలిపారు. ఎంపిపి అమ్రేష్, వైసిపి నాయకులు దాట్ల కృష్ణంరాజు, దేశాయి ప్రహ్లాద చారి, వీర సేనా రెడ్డి, ఏకం రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామన్న గౌడ్, చెన్నప్ప, సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, గోపాల్ రెడ్డి, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, ఎంపిడిఒ సుబ్బరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న వేణుగోపాల్

కృషితో ఏదైనా సాధ్యం

- మండల ప్రత్యేకాధికారి డాక్టర్ వేణుగోపాల్

ప్రజాశక్తి - చిప్పగిరి

అధికారుల కృషితోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ కె.వేణుగోపాల్ తెలిపారు. బుధవారం మండల కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ కొండయ్య ఆధ్వర్యంలో 'ఆడుదాం ఆంధ్ర', జగనన్న గృహ నిర్మాణాలు వంటి వాటిపై పంచాయతీ కార్యదర్శులు, పిఇటిలు మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలంటే ప్రతి అధికారి తమ పరిధిలోని అంశాలను పూర్తిగా తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ క్రీడాకారులను వెలికి తీసే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఏ ఒక్కరూ అశ్రద్ధ చేయకుండా 'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయాలని కోరారు. క్రీడల నిర్వహణకు మైదానాలను పరిశీలించారు.

చిప్పగిరి ఉన్నత పాఠశాల, కెజిబివిలో ఆకస్మిక తనిఖీ

చిప్పగిరి ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కింద జరుగుతున్న అభివృద్ధి పనులను, మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కెజిబివి పాఠశాలలో బాలికలతో కలిసి భోజనం చేశారు. విద్యా బోధన, భోజనం ఎలా చేస్తున్నారు, బాగుందా లేదా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జెసిడిఒ సునీత, ఎంఇఒలు సావిత్రమ్మ, బాల నాయుడు, ఇఒఆర్‌డి బాలన్న, ఎపిఒ మాధవ శంకర్, పిఇటి జానకి, ప్రధానోపాధ్యాయులు లతీఫ్, కెజిబివి ప్రిన్సిపల్ సౌజన్య, ఎంఆర్‌సి అధికారులు శ్రీను, నెట్టికల్లు పాల్గొన్నారు.

'సాగులో ఉన్న భూమిని ఆన్‌లైన్ చేసుకున్నారు'

దేవనకొండ : సాగులో ఉన్న భూమిని ఆన్‌లైన్ చేసుకున్నారని, తనకు న్యాయం చేయాలని ఆ గ్రామానికి చెందిన మహిళా రైతు సుంకులమ్మ కోరారు. బుధవారం తహశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలోని జిల్లెడు బుడకల రెవెన్యూ పరిధిలో మాదాపురం గ్రామ శివారులో గత 30 ఏళ్ల నుంచి 432/2ఎ సర్వే నెంబర్‌లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగులో ఉన్నామని తెలిపారు. దేవనకొండకు చెందిన ఓ వ్యక్తి ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డులో నమోదు చేసుకున్నారని చెప్పారు. తహశీల్దార్ స్పందిస్తూ... సంబంధిత ఆక్రమణదారునికి నోటీసులు జారీ చేసి ఆన్‌లైన్ నుంచి తొలగిస్తామని హామీ ఇచ్చారు.

'పేదల పక్షపాతి వైసిపి ప్రభుత్వం'

ప్రజాశక్తి - ఆదోని

ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతిగా నిలిచారని మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా తెలిపారు. బుధవారం ఆదోనిలోని 8వ వార్డులో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజల ఆశీస్సులతో 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా, వై.సాయి ప్రసాద్ రెడ్డి ఆదోని ఎమ్మెల్యే అవుతారని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, నాగరాజ్ బాబు, తారానాథ్, ఎల్లప్ప, ప్రసాద్, చిన్న, నల్లారెడ్డి పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలం సుంకేశ్వరి గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వాలంటీర్లకు, బూత్ కన్వీనర్లకు కిట్లు పంపిణీ చేశారు. సర్పంచి ముక్కరన్న, మాజీ ఎంపిటిసి రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. **ఆస్పరి** మండలంలోని ముత్తుకూరు గ్రామంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడారు. ముత్తుకూరు గ్రామానికి రూ.30,99,08,694తో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును, వైసిపి జెండాను ఆవిష్కరించారు. వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, సర్పంచి తోయజాక్షప్ప, సొసైటీ సిఇఒ అశోక్, నాయకులు వేణు, చంద్ర, మనోహర్ రెడ్డి, రాజన్న గౌడ్, కౌలుట్ల, తిమ్మప్ప పాల్గొన్నారు.

వైభవంగా పీఠాధిపతుల పూర్వాశ్రమ కుమార్తె వివాహం

- వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల పూర్వాశ్రమ రెండో కుమార్తె, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పండిత కేసరి మహామహోపాధ్యాయ బిరుదాంకితులు డాక్టర్ రాజా ఎస్.గిరియాచార్యుల మనవరాలు అభిజ్ఞ, శ్రీష జోష్ వివాహ వేడుకలు వైభవంగా జరిగాయి. బుధవారం స్థానిక హెచ్ఆర్‌బి కల్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పండితుల వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఒక్కటైన జంటను తలంబ్రాలతో ఆశీర్వదించారు. దేశ అటార్నీ జనరల్ వెంకటరమణి, కర్ణాటక హైకోర్టు జడ్జీలు జస్టిస్ దినేష్ కుమార్, జస్టిస్ శ్రీషానంద, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు వై.సీతారామిరెడ్డి, ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, పూజారి వ్యాసరాజాచార్, లక్ష్మీకాంత రెడ్డిలు వధూవరులను ఆశీర్వదించారు. గిరియాచార్యులను ప్రముఖులు పలుకరించి ఆశీస్సులు పొందారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న వారికి ఎలాంటి అసౌకర్యమూ కలుగకుండా శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, గోరుకల్లు కృష్ణస్వామి, వాజీంద్ర ఏర్పాట్లు చేశారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

సేవా దృక్పథంతో ముందుకు

- వైసిపి జిల్లా కోశాధికారి మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి- దేవనకొండ

ఆపదలో ఉన్న వారికి సేవా దృక్పథంతో సహకారం అందించేందుకు అందుబాటులో ఉంటామని వైసిపి జిల్లా కోశాధికారి తెర్నేకల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేవనకొండ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కొద్దిరోజుల క్రితం ఎస్సీ కాలనీలో విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధమైన ఎద్దు రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కష్టంలో ఉన్న పేదలను ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు. తెర్నేకల్ సర్పంచి అరుణ్ కుమార్, ఉప సర్పంచి భర్త బెల్ ఈరన్న, ఎంపిటిసి నామాల శ్రీనివాసులు, వార్డు సభ్యులు బడే సాబ్, తిమ్మప్ప, ఎంపిటిసి మహేష్, వైసిపి నాయకులు బంగి వీరభద్ర పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళి

ప్రజాశక్తి - మంత్రాలయం

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని, అంటరానితనం, కులవివక్ష వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేశారని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్, జైభీమ్ ఎంఆర్‌పిఎస్, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎమ్‌డి.అంజిబాబు, ఉపాధ్యక్షులు జయరాజు, జైభీమ్ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ దేవపుత్ర మాదిగ మాట్లాడారు. ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కోసం అంబేద్కర్ పోరాడారని తెలిపారు. కెవిపిఎస్ నాయకులు ప్రాణేష్, ఆంధ్రయ్య, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ చిలకలడోన నాయకులు భాస్కర్, రంగన్న, నవీన్ కుమార్, చిన్న, జైభీమ్ ఎంఆర్‌పిఎస్ నాయకులు సురేష్ సుమాల, రామకృష్ణ, అనిల్ కుమార్, మారెప్ప, పోతప్ప, శాంతి, ప్రకాష్, జిన్నోడు, జయపాల్, తోటయ్య, హనుమప్ప పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు (రూరల్)**లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, టిడిపి కురువ సాధికారిక కమిటీ సభ్యులు, అడ్వకేట్ కెటి.మల్లికార్జున, ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, తెలుగు మహిళా నాయకులు గోకారమ్మ, మల్కాపురం పురుషోత్తమ రెడ్డి, ఎరుకుల మారెన్న, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బర్, మేటీ వలీ బాష, ఆఫ్గాన్ వలిబాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, సప్లయర్స్ బంగారప్ప, అల్వాల ప్రసాద్, జైపాల్, పందికోన సురేష్, జాలవాడి ఏసన్న, టిడిపి మండల నాయకులు బోయ శ్రీనివాసులు, పాపారాయుడు, సోమప్ప, మార్క్, వెంకటేష్ పాల్గొన్నారు. **నందవరం** మండలం హాలహర్వి గ్రామంలో సర్పంచి మునెమ్మ, తిమ్మప్ప, బజారి, తలారి గోరంట్ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరసప్ప, నియోజకవర్గ అధ్యక్షులు మధుబాబు హాజరయ్యారు. నందవరంలో జైభీమ్ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు చిక్కం జానయ్య ఆధ్వర్యంలో బస్టాండ్‌లో నివాళులర్పించారు. దుబ్బ గోరంట్ల, లెవెల్ గోరంట్ల, ఎర్రిస్వామి, రాజశేఖర్, ఉరుకుందు, ఎర్రోడు, ఈరన్న, తిక్కన్న, నాయకులు శాంతి పాల్గొన్నారు. **హోళగుంద**లో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ సిహెచ్.నాగరాజు, దళిత సమైక్య మండల అధ్యక్షులు నల్ల మల్లేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీనియర్ పాత్రికేయులు అమీర్ సాబ్, పెద్ద హ్యేట విరుపాక్షి, రవికాంత్, ఈ.నాగరాజ్ గౌడ్, గజ్జహళ్లి విశ్వనాథ్, సమతగిరి మంజునాథ్, సాయి బేస్, మధు, నజీర్ బాష, మహేష్ గౌడ్, సమాజ సేవకుడు ఈరన్న, బుడగ జంగాల నాయకులు రామాంజనేయులు, ముగ్గు గోవిందు, రామదాసు పాల్గొన్నారు. **దేవనకొండ** బస్టాండ్ సమీపంలో వైసిపి జిల్లా మహిళా అధ్యక్షులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కాలనీలో విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధమైన దళిత రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి 150 కిలోల బియ్యాన్ని అందించారు. ఎంపిటిసి తపాల శ్రీనివాసులు, తెర్నేకల్ మాజీ సర్పంచి రాజన్న పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు ఎన్‌వి.రామాంజనేయులు, బేతాళ బడేసాబ్, శ్రీధర్ నాయుడు, తిరుపతయ్య నాయుడు, పూజారి చంద్రశేఖర్, అడ్వకేట్ వెంకటేశ్, రమేష్ నాయుడు, మిన్నెల్లా, కొత్తింటి ఫక్రుద్దీన్, గౌవుండా రహమతుల్లా, షాషా వలీ, హరి కృష్ణ పాల్గొన్నారు.



మంత్రాలయంలో మాట్లాడుతున్న నాయకులు

ఎంబి చర్చి నుంచి ఖబరుస్తాన్ రోడ్డు అధ్వానం

- కమిషనర్‌కు టిడిపి వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పట్టణంలో ఎంబి చర్చి నుంచి ఖబరుస్తాన్ వరకు రోడ్డు అధ్వానంగా ఉందని, బిటి రోడ్డును నిర్మించడంలో వైసిపి ప్రభుత్వం, ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి విఫలం చెందారని టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న విమర్శించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలోని మిలటరీ కాలనీ, అబ్బాస్ టాకీస్, హెచ్‌బిఎస్ కాలనీ, ఎల్ఐసి రోడ్లను బిటి రోడ్లుగా అభివృద్ధి చేశారని తెలిపారు. దళితవాడల్లో ఎంబి చర్చి నుంచి ఖబరుస్తాన్ రోడ్డు వేయడంలో అధికారులు, ఎమ్మెల్యే వివక్షత చూపుతూ, నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈనెల 25 క్రిస్మస్ లోపు బిటి రోడ్డు వేయకపోతే దళితవాడల ప్రజలతో మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. కమిషనర్ మాట్లాడుతూ... కలుగొట్ల రోడ్డు ఆర్అండ్‌బి పరిధిలోకి వస్తుందా, లేక మున్సిపల్ పరిధిలో ఉందా అని సర్వే చేసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతామని హామీ ఇచ్చారు. వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, తెలుగు మహిళా నాయకులు గోకారమ్మ, మల్కాపురం పురుషోత్తం రెడ్డి, ఎరుకుల మారెన్న, టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు కెఎమ్‌డి.అబ్దుల్ జబ్బర్, మేటీ వలి బాష, ఆఫ్గాన్ వలీ బాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, సప్లయర్స్ బంగారప్ప, అల్వాల ప్రసాద్, జగతాప్ జైపాల్, పందికోన సురేష్, జాలవాడి ఏసన్న, టిడిపి మండల నాయకులు బోయ శ్రీనివాసులు, పాపారాయుడు, సోమప్ప, మార్క్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI
I.A. 192/2019
IN
O.S. 2/2011

Between
1) Sabera Begum
2). Zareena Begum. ...Petitioners

Vs

B. Ghouse Boe Died by I. R's
B Basheer Ahmed and 20 others. ...Respondants

Notice to Respondants No. 18 to 22-

Respondant No 18:- M.Shaikshavali S/o Late M.Abdul Gaffoor alias Munna, aged 45 years

Respondant No 19:- M.Shatia D/o Late M. Abdul Gaffoor alias Munna, aged 41 years,

Respondant No. 20:- M. Shoheb S/o Late M.Abdul Gaffoor alias Munna, aged 39 years,

Respondant No 21:- M.Ghousia D/o Late M.Abdul Gaffoor allas Munna, Muslim, agod 37 years,

Respondant No. 22:- M Shafiqa D/o Late M.Abdul Gaffour alias Munna, aged 35 years, All are Muslims, resident of H. No 25-49 Havannapet, Near Methar Masjid Adoni

Whereas the above named Petitioners filed the petition for restoration of the suit and the same is posted for your appearance on 28-12-2023

You are hereby directed to appear in person or through your Advocate on 28-12-2023 at 10.30 a.m. before the above said Court to answer the said claim. Failing which the matter will be decided in your atisence

G.C.RANGANNA,
G.RAJESH,
Advocates for Petitioners.

IN THE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI.
I.A. 194/2019
IN
O.S. 2/2010

Between:
1). Sabera Begum
2) Zareena Begum. ...Petitioners

Vs

B.Ghouse Bee Died by L. R's
B.Basheer Ahmed and 21 others. ...Respondants

Notice to Respondants No. 19 to 23-

Respondant No 19:- M.Shaikshavali S/o Late M.Abdul Gaffoor alias Munna, aged 46 years.

Respondant No 20:- M.Shafia D/o Late M.Abdul Gaffoor alias Munna, aged 41 years.

Respondant No. 21:- M.Shoheb S/o Late M Abdul Gaffoor alias Munna, aged 39 years,

Respondant No. 22:- M.Ghousia D/o Late M.Abdul Gaffoor alias Munna. Muslim, aged 37 years,

Respondant No. 23:- M.Shafiqa Dio Late M.Abdul Gaffoor alias Munna, aged 35 years, All are Muslims, resident of H.No. 25-49, Havannapet, Near Methar Masjid, Adoni.

Whereas the above named Petitioners filed the petition for restoration of the suit and the same is posted for your appearance on 28-12-2023

You are hereby directed to appear in person or through your Advocate on 28-12-2023 at 10.30 a.m. before the above said Court to answer the said claim. Failing which the matter will be decided in your absence.

G.C. RANGANNA,
G. RAJESH,
Advocates for Petitioners.

IN THE COURT OF THE HONOURABLEI PRL.JUNIOR CIVIL JUDGE AT WANA-PARTHY
O.S.No.202 of 2022

Between:
Thatikonda Anjaneyulu plaintiff
and
Smt.Boddu Suvamamma and others Defendants

కోర్టు వారి నోటీస్

To,
Amarnath S/o A.Ranga Swamy,
Age:40 years,Occ:Business R/o
H.No.4-139-B,Govirimama pally Village of Komiligundu Mandal,
Kurnool District.

ఇందుమూలంగా పై వ్యక్తి కి తెలియజేయటం ఏమనగా మీపై పైనా ఉన్నా కోర్టులో **injun ction** దావా వేసి ఉన్నారు.ఇట్టి దావాలో **Order 39 rule 1 and 2** పిటిషన్ కూడా వేసి యన్నారు.ఇట్టి పిటిషన్‌లో మరియు దావా లో తమకి కోర్టు నుండి చాలా సార్లు నోటీస్ పం పి ఉన్నాము.కానీ మీరు వుద్దేశ్వక పూర్వకంగా వాటిని తిరస్కరిస్తున్నారు. కావున ఈ బహిరం గ ప్రకటన ద్వారా మీకు సమన్లు మరియు నోటీస్ జారీ చేయటం జరిగింది. పై దావా మరియు పిటిషన్ తేది;**13-12- 2023** నాడు వాయిదా వేయబడి ఉన్నది.కా వున పై తేది రోజున ఉదయం 10;30 నిమి షాలకు పైనా తెలిపిన కోర్టులో మీరు గాని మీ అనుమతి పొందిన వ్యక్తి గాని హాజరై జవాబు దాఖలు చేసుకోవలసి ఉన్నది.లేని పక్షంలో పిటిషన్ ను మీకు వ్యతిరేకంగా నిర్ణయించబ డుతుంది.

"కోర్టు వారి ఉత్తర్వులతో"
ఇట్లు
బక్షి చంద్రశేఖర్ రావు
యండి॥మహమూద్॥
ఎస్.రవీందర్ & ఎల్.రాముడు
యం.కరుణాకర్
న్యాయవాదులు
రామ్ నగర్,వనపర్తి
సెల్;9440704432,9394022382

సమస్యలు పరిష్కరించాలి

- అంబేద్కర్ విగ్రహానికి అంగన్వాడీల వినతి

ప్రజాశక్తి - కోసిగి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించి తమ సమస్యలు పరిష్కరించేలా చూడాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బుధవారం కోసిగిలో ప్రభుత్వంపై నిరసన చేపట్టారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంగన్వాడీ యూనియన్ మంత్రాలయం ప్రాజెక్టు అధ్యక్షులు హెబ్సిబా రాణి, లుసమ్మ, సిఐటియు మండల కార్యదర్శి రాముడు, రైతుసంఘం మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఈనెల 8 నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు లుసమ్మ, వరలక్ష్మి, దేవి, యు.లక్ష్మి, ఉమా దేవి, నాగమణి, రాణి, లక్ష్మి పాల్గొన్నారు. **ఆదోని**లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, లక్ష్మి, ఉమా మహేశ్వరి, భారతి పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి : అంగన్వాడీ సమస్యలపై 8న జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా సమితి సభ్యులు పి.జానకి, పట్టణ గౌరవాధ్యక్షులు టి.వీరేష్ కోరారు. ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వినతిపత్రం అందజేశారు. సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు ఎస్.సుదర్శన్, కల్లుబావి రాజు, సహాయ కార్యదర్శులు కుమార్ స్వామి, ఎ.విజయ్, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి బి.వెంకన్న, షేక్షావలి, అంగన్వాడీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఈరమ్మ, శారద, నాయకులు ప్రభావతి, గీతాదేవి పాల్గొన్నారు.

'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం'

ప్రజాశక్తి - ఆదోని



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్నేహ క్లినిక్ వైద్యులు సోమశేఖర్ సూచించారు. బుధవారం పట్టణంలోని బిఎస్ టాకీస్ రోడ్డులో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డెంగీ, మలేరియా, చికున్ గున్యా వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం జరిగే ప్రమాదం ఉందన్నారు. వాటి బారిన పడకుండా ముందస్తుగా హోమియోపతి మందులు వాడాలని తెలిపారు. ప్రతి సీజన్‌లో తమ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు.

బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ : టిడిపి

ఎమ్మిగనూరు : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని 4వ వార్డు టిడిపి కౌన్సిలర్ ఈ.రామదాసు గౌడ్, టిడిపి 7వ వార్డు ఇన్‌ఛార్జీ అంబేద్కర్, సీనియర్ నాయకులు వై.గంగన్న తెలిపారు. బుధవారం 7వ వార్డులో 'బాబు ష్యూరిటీ, భవిషత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి పాలనలో అవినీతి పెరిగిందని, అరాచక పాలనను ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. టిడిపి నాయకులు నాగరాజు, భీమ గౌడ్, వీరేష్, మల్లికార్జున, ఉరుకుంద పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: ADONI
I.A.No.1525/2006 IN O.S.NO. 367/2003.

Between:-
J.Padmavathi aged about 29 years w/o P.Rajasekhar, Hindu, Sinecure, resident of H.No. 22/73, Kárvanpet, Adoni. ...Petitioner/Plaintiff

Vs

1. J.Jayamma, aged about 55 years w/o J. Narayana Swamy, Hindu Sinecure Resident of H.No. 22/74 Karvanpet, Adoni
2. J.Eramma aged about 33 years w/o Lakshmana Hindu Sinecure Resident of C/O Nanubaipatel, Rekha Kirani Store, Pardi (T) Valsad (District) Gujarat State
3. J.Venkata Narasimhulu aged about 32 years s/o J.Narayana Swamy Hindu Auto driver Resident of D.No 40/77/3 Bangarupeta, Kurnool
4. J.Mallikarjuna aged about 30 years s/o J.Narayana Swamy Hindu Resident of C/O K. Branmalah, TGV Nagar E.Thandrapadu, Kurnool District.
5. J.Lakshinarayana aged about 28 years s/o J.Narayana Swamy, Teacherm resident of D.No. 22/74, Karvanpet, Adoni
6.J.Venkateswari aged about 45 years w/o late J.Venkata Narasimhulu Resident of D.No. 40/77/3 Bangarupeta Kurnool
7. J.Narasimhulu aged about 45 years son of late J.Venkata Narasimhulu, Resident of H.No.40/77/3 Bangarupeta Kürnool
8. J. Manjula aged about 22 years Hindu, Resident of H.No.40/77/3 Bangarupeta, Kurnool

R6 to R8 added as per orders passed in I.A.No.1167/2018 dated 19.9.2018.
...Respondents/Defendants

I have been appointed as an Advocate-Commissioner for the purpose of conducing open auction of the A & B schedule mentioned properties appended to the Preliminary decree excluding the item No 1 of 'B' Schedule property which was already allotted to the Petitioner.

I am conducting open auction of the schedule mentioned properties as per direction of Commissioner's warrant issued to me by this Hon'ble Court, in Court Compound at Adoni on 28/12/2023 in between 10 30 A.M. to 5.00 P.M. The Petitioner and all the respondents and third parties may bid in open auction of the schedule mentioned A & B properties on the above mentioned date.

'A' SCHEDULE

Item No.1 and 2 :
House building situated within the Registration District of Kurnool & Sub. Registration District of Adoni, within the limits of Adoni Municipality bearing Door No. 73 and Door No.74 in ward No.22 with common boundaries:

Boundaries for item No.1 and 2 :
East : Houses of Eramm, Lakshmanna and Shaik Sab
West : Rastha
North : Gangamma & Shaik Sab's Houses
South : Rastha and House of Nannay Sab

Measurements: item No.1 of Doar No. 73 Valuation is Rs. 10,63,380/-
East to West : 22 1/2 % feet or 3.81 meters
North to South : 24 1/2 feet or 7.54 metters

Item No.2:
East to West : 12 1/2 feet or 3.73 meters
North to South : 3 1/2 feet or 1.1/4 meters

Item No.3 :
East to West : 6 1/4 feet or 2.06 meters
North to South : 15 3/4 feet or 4.80 meters

Item No.4:
East to West : 17 1/2 feet or 5.33 meters
North to South. : 18 feet or 5.49 meters

Item No.5:
East to West : 21 3/4 feet or 6.48 meters
North to South : 23 1/4 feet or 7.09 meters

Measurements for Door No. 74 in Ward No.22: Valuation: Rs. 5,07,200/-

Item No.6:
East to West : 19 feet or 5.79 meters
North to South : 11 1/4 feet or 3.43 meters

Item No.7:
East to West 17 1/2 feet or 5.33 meters
North to South. 9 feet or 2.74 meters

ITEM NO. 3:
Open site situated within the Registration District of Kurnool and Sub Registration District of Adoni, within the limits of Adoni Municipality without door number in ward No.22 with the following boundaries:
East : Houses of Nannay Sab
West : House of Rajeswari
North : Rastha
South : Houses of Rangaiah and Venkataramudu
Measurements :
East to west 20 1/4 feet or 6.17 meters
North to South: 21 1/2 feet or 6.55 meters
Valuation: Rs. 2,90,220/-

ITEM NO.4:
House situated within the Registration District of Kurnool and Sub Registration District of Adoni, within the limits of Adoni Municipality bearing D.No. 163 In Ward No.22 Valuation: Rs.11,55,260/-

Bounded by:
East : Road
West : House of Plaintiff and Defendants
North : House of Lakshmanna
South : House of Sreenivasulu

'B' SCHEDULE

Item No.2:
House Plots situated within the Registration District of Kurnool and Sub. Registration District of Adoni within the limits of Mandigeri Gram Panchayath bearing Sy.No. 464 C bearing Plot No.6 and Plot No.36

Boundaries for Plot No.36:
East : Road
West : Plot No.26
North : Plot No. 35
South : Plot No.37

Measurements Plot No.36: Valuation: Rs. 7,00,000/-
East to West : 45 feet
North to South : 35 feet

Boundaries for Plot No.6 Valuation: Rs. 7,00,000/-
East : Plot No.13
West : Road
North : Plot No. 15
South : Plot No.7

'C'SCHEDULE

Income derived from Plaint 'A' schedule properties by way of rent of house bearing D. No. 73 in ward No.22 for the last three years comes to Rs.3,600/- and lease amount of landed property mentioned in 'B' Schedule Rs.9,999/- per thee year.

A.LAKSHMI NARAYANA,
MA.,B.L.,
ADVOCATE - COMMISSIONER,
ADONI.
Cell: 9652482161